## రోగిని చితకబాదిన డాక్టర్

హిమాచల్ ప్రదేశ్‌లోని సిమ్లాలోని ఇందిరా గాంధీ మెడికల్ కాలేజీ (ఐజీఎంసీ)లో సోమవారం ఒక వైద్యుడు రోగిపై దాడి చేశాడని ఆరోపణలు వచ్చాయి. వైద్య పరీక్షల నిమిత్తం అర్జున్ పన్వర్ అనే వ్యక్తి ఆసుపత్రికి వెళ్ళినప్పుడు ఈ సంఘటన చోటుచేసుకుంది. సిమ్లా జిల్లాకు చెందిన అర్జున్ పన్వర్ కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు.


# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక






సూర్యాపేట | మంగళవారం | 23-122025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:335 | పేజీలు: 4 | వెల: రూ.1/-




తులం రూ.1.38 లక్షలకు చేరిన

## బంగారం ధర

- ఢిల్లీలో రూ.1,685 పెరిగి రూ.1,38,200కు చేరిన పసిడి ధర
- రూ.2,14,500కు చేరుకున్న కిలో వెండి ధర
- ఆర్థిక అనిశ్చితి ప్రభావంతో పెరుగుతున్న ధరలు

న్యూఢిల్లీ,డిసెంబర్22,(నిజం చెప్తుతాం)
దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం బంగారం ధరలు జీవనకాల గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం ఢిల్లీలో 10 గ్రాముల బంగారం ధర రూ.1,685 పెరిగి రూ.1,38,200కు చేరుకుంది. వెండి ధర కూడా భారీగా పెరిగింది. కిలో వెండి ధర రూ.2,14,500కు చేరుకుంది

# కేసీఆర్ చంద్రబాబు శిష్యుడే

- వీడియో సాక్ష్యాలతో కేసీఆర్‌ను కడిగేసిన రేవంత్ రెడ్డి
- కేసీఆర్.. చంద్రబాబు శిష్యుడు కాబట్టే తెలంగాణకు జల ద్రోహం చేశారన్న రేవంత్
- గతంలో కేసీఆర్ మాట్లాడిన మాటల వీడియోను ప్రదర్శించిన సీఎం
- కేసీఆర్ సభలు పెట్టే చోటల్లా ఈ వీడియోను ప్రదర్శిస్తామని హెచ్చరిక



హైదరాబాద్,డిసెంబర్22,(నిజం చెప్తుతాం)
గత పదేళ్ల పాలనలో కేసీఆర్ తెలంగాణ జల ప్రయోజనాలను పొరుగు రాష్ట్రానికి ఎలా ధారాదత్తం చేశారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాక్ష్యాధారాలతో సహా బయటపెట్టారు. ఆదివారం విలేకరుల సమావేశంలో తన మొబైల్ ఫోన్‌లో పాత వీడియోలను ప్రదర్శించారు. అందులో కేసీఆర్ మాట్లాడుతూ.. "తెలంగాణ భూభాగం ఎత్తులో ఉంది, నీటిని ఎత్తిపోయడం ఖర్చుతో కూడుకున్న పని.. కాబట్టి ఏపీ సోదరులే ఆ నీటిని వాడుకోవాలి" అని కేసీఆర్ చెప్పడం వెనుక ఉన్న మర్మమేంటని ప్రశ్నించారు. ఇచ్ఛాపురం నుంచి శ్రీకాళహస్తి వరకు బరాజ్‌లు కట్టుకోవాలని చంద్రబాబుకు సలహా ఇచ్చింది కేసీఆరేనని, పట్టిసీమ ప్రాజెక్టును గొప్పగా పొగిడింది కూడా ఆయనేనని రేవంత్ ఆరోపించారు. "పోతిరెడ్డిపాడు నుంచి 10 టీఎంసీల నీటిని తరలించుకోమని చెప్పి.. మన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు సామర్థ్యాన్ని మాత్రం 2 టీఎంసీల నుంచి 1 టీఎంసీకి కుదించిన ఘనత కేసీఆర్‌దే" అని మండిపడ్డారు. కేసీఆర్ బహిరంగ సభలు పెట్టే చోటల్లా ఆయన ఏపీ ప్రాజెక్టులను సమర్థిస్తూ మాట్లాడిన ఈ వీడియోలను ప్రదర్శిస్తామని హెచ్చరించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతో బీఆర్ఎస్‌కు రహస్య సయోధ్య కుదిరిందని రేవంత్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు.



# 'శాంతి' బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

- అణురంగంలో ఇక ప్రైవేట్ భాగస్వామ్యం
- ఈ మేరకు నోటిఫికేషన్‌ను విడుదల చేసిన కేంద్రం
- ఈ బిల్లు ద్వారా అణు రంగంలో ప్రైవేట్ భాగస్వామానికి మార్గం సుగమం
- 1962 నాటి అణుశక్తి చట్టం, 2010 నాటి అణు బాధ్యత సంబంధిత చట్టాల రద్దు

న్యూఢిల్లీ,డిసెంబర్22,(నిజం చెప్తుతాం)
సస్టెయినబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియాబిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేశారు. ఈ మేరకు కేంద్రం తాజాగా ఓ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దీంతో ఈ బిల్లు ద్వారా అణు రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యానికి మార్గం సుగమమైంది. శాంతి బిల్లు పౌర అణు రంగాన్ని నియంత్రించే ప్రస్తుత చట్టాలన్నింటినీ కలిపి ప్రైవేట్ కంపెనీలకు అవకాశం కల్పిస్తుంది. ఇది 1962 నాటి అణుశక్తి చట్టం, 2010 నాటి అణు బాధ్యత సంబంధిత చట్టాలను రద్దు చేసింది.



క్రికెట్ కు గుడ్ బై చెప్పిన

## కృష్ణప్ప గౌతమ్

- అన్ని ఫార్మాట్ల క్రికెట్‌కు వీడ్కోలు పలికిన కృష్ణప్ప గౌతమ్
- భారత్ తరఫున ఒకే ఒక్క వన్డే ఆడిన కర్ణాటక ఆల్‌రౌండర్
- ఐపీఎల్ 2021లో అత్యంత ఖరీదైన అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా రికార్డ్

భారత క్రికెటర్, కర్ణాటక ఆల్‌రౌండర్ కృష్ణప్ప గౌతమ్ తన ప్రొఫెషనల్ క్రికెట్ కెరీర్‌కు ముగింపు పలికాడు. సోమవారం అన్ని ఫార్మాట్ల నుంచి రిటైర్ అవుతున్నట్లు అధికారికంగా ప్రకటించాడు. బెంగళూరులోని కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్) మీడియా లాంజ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఈ నిర్ణయాన్ని వెల్లడించాడు.

కాళేశ్వరం కేసీఆర్ హయాంలోనే

# కూలింది

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

- మేడిగడ్డ గురించి మాట్లాడటం ఆపి.. సిగ్గుతో తలదించుకోవాలి
- కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులతోనే రాష్ట్రంలో సాగునీరు అందుతోంది
- బీఆర్ఎస్ హయాంలో ఐదేళ్లలో వాడుకున్న నీరుర 70,80 టీఎంసీలే



హైదరాబాద్,డిసెంబర్22,(నిజం చెప్తుతాం)
కేసీఆర్ డిజైన్ చేసి, నిర్మించిన కాళేశ్వరం) వారి హయాంలోనే కూలిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. మేడిగడ్డ గురించి మాట్లాడటం ఆపి.. సిగ్గుతో తలదించుకోవాలన్నారు. కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులతోనే రాష్ట్రంలో సాగునీరు అందుతోందని ఉత్తమ్ వివరించారు. బీఆర్ఎస్ హయాంలో ఐదేళ్లలో వాడుకున్న నీరుర 70,80 టీఎంసీలే అన్నారు. రూ. 1.80 లక్షల కోట్ల ప్రాజెక్టు నిరుపయోగం కావడం కేసీఆర్, బీఆర్ఎస్ ఘనతే అన్నారు. ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు అనేది పదేళ్లకు అంగీకరించారని తెలిపారు.




మావోయిస్టులకు

# మరో ఎదురుదెబ్బ

- ఛత్తీస్ గఢ్ సరిహద్దులో మావోయిస్టుల భారీ డంప్ ధ్వంసం
- మీనాగట్ట అడవుల్లో ఆయుధ తయారీ కేంద్రం
- ధ్వంసం చేసిన భద్రతా దళాలు
- భారీ ఎత్తున పేలుడు పదార్థాలు స్వాధీనం

డిసెంబర్22,(నిజం చెప్తుతాం)
ఒడిశా-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతంలో మావోయిస్టులు దాచిపెట్టిన భారీ ఆయుధ సామగ్రిని భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. మావోయిస్టుల కదలికలపై అందిన పక్కా సమాచారంతో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టిన జవాన్లు, మీనాగట్ట అడవుల్లో భూమిలో పాతిపెట్టిన పేలుడు పదార్థాలను మరియు ఆయుధాలను వెలికితీశారు.సరిహద్దు జిల్లాల్లోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు భారీ విధ్వంసానికి ప్లాన్ చేస్తున్నట్లు ఇంటిలిజెన్స్ వర్గాల నుంచి సమాచారం అందింది. దీనితో రంగంలోకి దిగిన ప్రత్యేక బలగాలు, స్థానిక పోలీసు దళాలు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ తనిఖీల్లో మావోయిస్టుల ఆయుధ తయారీ కేంద్రాన్ని, ప్రదేశంలో మావోయిస్టులు నిల్వ చేసిన భారీ ఆయుధ గిడ్డంగిని గుర్తించారు. ఆయుధ తయారీ కేంద్రాన్ని ధ్వంసం చేసి, అక్కడున్న ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం, స్వాధీనం చేసుకున్న వాటిలో భారీ ఎత్తున ఐఈడీ పేలుడు పదార్థాలు, వైర్లు, డిటోనేటర్లు, మందుగుండు సామగ్రి మరియు కొన్ని దేశవాళీ తుపాకులు ఉన్నాయి. వీటితో పాటు మావోయిస్టులకు సంబంధించిన యూనిఫామ్‌లు, కిట్ బ్యాగులు మరియు విప్లవ సాహిత్యాన్ని కూడా భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి.
భారీ స్థాయిలో పేలుడు పదార్థాలు లభించడంతో ఆ ప్రాంతంలో అదనపు బలగాలను రంగంలోకి దించారు.



స్టాక్ మార్కెట్లలో కొనసాగిన

## బుల్ రన్

- సోమవారం భారీ లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు
- 638 పాయింట్లు పెరిగి 85,567 వద్ద ముగిసిన సెన్సెక్స్
- ఐటీ, మెటల్ రంగాల షేర్లలో వెల్లువెత్తిన కొనుగోళ్లు

న్యూఢిల్లీ,డిసెంబర్22,(నిజం చెప్తుతాం)
దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయంగా మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ, గత సెషన్‌లో కనిపించిన సానుకూలతను కొనసాగించాయి.

## తెలంగాణను వణికిస్తున్న చలి

- పలుచోట్ల సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు
- సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో అత్యల్పంగా 5 డిగ్రీల ఉష్ణోగ్రత
- 17 జిల్లాల్లో 10 డిగ్రీల కంటే తక్కువకు పడిపోయిన ఉష్ణోగ్రతలు

హైదరాబాద్,డిసెంబర్22,(నిజం చెప్తుతాం)



తెలంగాణ రాష్ట్రాన్ని చలిగాలులు వణికిస్తున్నాయి. సోమవారం పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో రాష్ట్రంలోనే అత్యల్పంగా 5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది.

సోనియా, రాహుల్ గాంధీలకు

## ఢిల్లీ హైకోర్టు నోటీసులు

- నేషనల్ హెరాల్డ్ కేసులో హైకోర్టు నోటీసులు
- ఈడీ ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకోవడానికి ట్రయల్ కోర్టు నిరాకరణ
- ట్రయల్ కోర్టు తీర్పును ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసిన ఈడీ




న్యూఢిల్లీ,డిసెంబర్22,(నిజం చెప్తుతాం)
నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలతో ఈడీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకోవడానికి ట్రయల్ కోర్టు నిరాకరించింది. ఈ తీర్పును ఈడీ ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసింది.

విదేశాలకు భారత

## విద్యార్థుల క్యూ

- నీతి ఆయోగ్ నివేదికలో కీలక విషయాలు
- విదేశాల్లో 13.35 లక్షల మంది భారతీయ విద్యార్థులు

న్యూఢిల్లీ,డిసెంబర్22,(నిజం చెప్తుతాం)



భారతదేశం నుంచి ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థుల సంఖ్య విపరీతంగా పెరుగుతోంది. ప్రపంచంలోనే అత్యధికంగా 18-23 ఏళ్ల వయసు యువత (సుమారు 15.5 కోట్లు) భారత్ లోనే ఉన్నప్పటికీ, విదేశీ విద్యపై ఆధారపడటం ఎక్కువవుతోందని నీతి ఆయోగ్ సోమవారం విడుదల చేసిన నివేదిక స్పష్టం చేసింది.

# బిట్‌లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు






జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 22: స్థానిక భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో భారత గణిత శాస్త్రవేత్త అయిన శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక ప్రిన్సిపాల్ ఎం. శ్రీనివాస చారి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి గణిత దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే గణిత శాస్త్రవేత్తగా ఎదిగి ప్రపంచానికి చిరస్మరణీయమైన సేవలందించారని ఈ సందర్భంగా తెలియజేశారు. విద్యార్థులు గణిత శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాజెక్టులను తయారుచేసి ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను సందర్శించి శుభాశీస్సులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు చాంద్ పాషా, సతీష్, స్వాతి రేఖ , మమత మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# కమిషనరేట్‌లో ఘనంగా కాకా వెంకటస్వామి వర్ధంతి వేడుకలు





**- సేవ,క్రమశిక్షణ, నైతికతకు జి. వెంకటస్వామి జీవితం నిదర్శనం అదనపు డీసీపీ కె.శ్రీనివాస్**

రామగుండం డిసెంబర్ 22, (నిజం న్యూస్)కాక జి వెంకటస్వామి వర్ధంతి వేడుకలను సోమవారం రోజున, రామగుండం పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు డీసీపీ(అడ్మిన్)కె. శ్రీనివాస్,పోలీస్ అధికారులు వెంకటస్వామి చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారుఈ సందర్భంగా..డిసిపి అడ్మిన్ మాట్లాడుతూ....సేవ, క్రమశిక్షణ,నైతికతకు జి.వెంకటస్వామి జీవితం నిదర్శనం అన్నారు.సుదీర్ఘకాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత, బడుగు,బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని,ఆయన సేవలను గుర్తిస్తూ నిరంతరం స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి,వర్ధంతి వేడుకలను నిర్వహిస్తోందని అన్నారు.ఈకార్యక్రమంలో..ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్,ఏ ఓ శ్రీనివాస్,పీసీ ఆర్ ఇన్స్పెక్టర్ రవీందర్,ఆర్ఐ దామోదర్, శ్రీనివాస్,శేఖర్,మల్లేశం, సూపరడెంట్స్ ఇంద్రసేన,సందీప్, సంధ్య,సిబ్బంది పాల్గొన్నారు.

# గాదె ఇన్నయ్య అరెస్టు అప్రజాస్వామికం



**-సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ భూపాలపల్లి జయశంకర్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్.**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 22: తెలంగాణ ఉద్యమకారుడు గాదె ఇన్నయ్యను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ భూపాలపల్లి జయశంకర్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అన్నారు. ఆదివారం జనగామ జిల్లా జఫర్గడ్ మండలంలో ఎన్ఐఏ పోలీసులు గాదె ఇన్నయ్యను అరెస్టు చేయడం, ఆయనపై అక్రమ కేసులు పెట్టడాన్ని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను భౌతికంగా నిర్మూలిస్తుందని, మావోయిస్టులు చర్చలకు సిద్ధపడినప్పటికీ ప్రభుత్వం సానుకూలంగా లేదని, ఆపరేషన్ కగార్ ను వ్యతిరేకిస్తున్న మేధావులపై, ప్రజాస్వామిక వాదులపై కక్షపూరిత వేధింపులకు ప్రభుత్వం పాల్పడుతుందని ఆయన విమర్శించారు. అందులో భాగంగానే గాదె ఇన్నయ్యపై కేసులు బనాయించారని, కేసులను ఉపసంహరించుకొని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని మారపల్లి మల్లేష్ డిమాండ్ చేశారు.

# మహనీయుల జాతర మహోత్సవాన్ని విజయవంతంయు చేయాలి..



**- డా.మార్షల్ దుర్గం నగేష్**

రామగుండం డిసెంబర్ 22, (నిజం న్యూస్)మహాత్మా జ్యోతిరావు ఫులే,రాజర్షి షాహూ మహారాజ్,డా.బి.ఆర్□. అంబేడ్కర్□ల భావజాలాన్ని ప్రజల్లో మరింత విస్తృతంగా తీసుకెళ్లే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఫులే-షాహూ-అంబేడ్కర్ గాపక్ మహోత్సవాన్ని (మహనీయుల జాతర) విజయవంతం చేయాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.మార్షల్ దుర్గం నగేష్ పిలుపునిచ్చారు. డిసెంబర్□ 24,25 తేదీల్లో మహారాష్ట్ర గడ్చిరోలీ జిల్లా సిరొంచాలో జరగనున్న ఈ మహోత్సవానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరుకావాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా.. సోమవారం పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీలోని సమతా గ్రంథాలయంలో బుద్ధిష్టి సొసైటీ ఆఫ్ ఇండియా, బోధిసత్వ సమాజ్, మిలింద ట్రస్ట్,నేతకాని మహర్ సంఘం నాయకులతో కలిసి, మహోత్సవ పోస్టర్□ను ఆయన ఆవిష్కరించారు.అనంతరం డా.మార్షల్ దుర్గం నగేష్ మాట్లాడుతూ ఫులే-షాహూ-అంబేడ్కర్□లు ప్రతిపాదించిన సమానత్వం,సామాజిక న్యాయం,మానవ గౌరవం వంటి విలువలు నేటి సమాజానికి దిక్సూచిగా నిలుస్తున్నాయని తెలిపారు.వారి ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిర్వహిస్తున్న ఈ మహోత్సవం సామాజిక చైతన్యాన్ని పెంపొందించే వేదికగా నిలుస్తుందన్నారు.తెలంగాణతో పాటు,పలు రాష్ట్రాల నుంచి ప్రజలు ఈ మహనీయుల జాతరకు తరలిరానున్నారని,ప్రతి ఒక్కరూ..కుటుంబ సమేతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఇలాంటి కార్యక్రమాల ద్వారా యువతలో సామాజిక స్పృహ,సమానత్వ భావన మరింత బలపడుతుందని పేర్కొన్నారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో..సమతా ఫౌండేషన్, సమతా గ్రంథాలయ నిర్వాహకురాలు ప్రమీల నగేష్,బుద్ధిష్టి సొసైటీ ఆఫ్ ఇండియా నాయకులు కోలా శ్యామ్,బోధిసత్వ సమాజ్ అధ్యక్షులు హైదర్ వలి,మిలింద ట్రస్ట్ అధ్యక్షులు దుర్గం వెంకటి,సభ్యులు కావేరి శంకర్,ముడిమడుగుల నారాయణ,నేతకాని మహర్ సంఘం నాయకులు జాడి రాజేశం,సమతా సైనిక దళ్ సభ్యులు దుర్గం వెంకట నరసయ్య, నిఖిల్ సాయి,హరక్షిత తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మాజీ మంత్రి జి. వెంకటస్వామి వర్ధంతి వేడుకలు..



**- నగరపాలక సంస్థ కార్యాలయంలో..**

రామగుండం డిసెంబర్ 22, (నిజం న్యూస్)మాజీ కేంద్ర మంత్రి జి.వెంకట స్వామి వర్ధంతి పురస్కరించుకొని ప్రభుత్వ ఆదేశాల మేరకు,రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో.. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు),కమిషనర్ జె, అరుణ శ్రీ ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో..నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.వి.రామన్,సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు,అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు,ఎసిపి శ్రీ హరి,ఆర్ ఓ ఆంజనేయులు,నగర పాలక సంస్థ అధికారులు,మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల స్ఫూర్తిని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలి... అదనపు కలెక్టర్ డి.వేణు



**- జి.వెంకట స్వామి (కాక) వర్ధంతి కార్యక్రమంలో.. పాల్గొన్న అదనపు కలెక్టర్**

రామగుండం డిసెంబర్ 22, (నిజం న్యూస్)మహనీయుల స్ఫూర్తిని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారుసోమవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన జి.వెంకట స్వామి (కాక) వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ...మారు మూల ప్రాంతంలో జన్మించినప్పటికీ జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగిన మహనీయులు జి.వెంకట స్వామి (కాక) కేంద్ర మంత్రిగా, వివిధ పదవులు చేపట్టి,ప్రజలకు సేవ చేశారని,అటువంటి మహనీయులు మన ప్రాంతంలో జన్మించడం మనందరికీ గర్వ కారణమని అన్నారు. జి.వెంకట స్వామి అందించిన స్ఫూర్తితో.. మనందరం పని చేయాలని,విధులు నిర్వహించే సమయంలో అట్టడుగు వర్గాల వారికి మన వంతు సహకారం అందేలా చూడాలని అదనపు కలెక్టర్ సూచించారు.మన ప్రాంతంలోని పేదలకు వెంకటస్వామి అనేక సేవలు అందించారని, ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేయడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర స్థాయి ప్రభుత్వాలలో కీలక పాత్ర పోషించి,పేదల అభ్యున్నతి కోసం, తెలంగాణ రాష్ట్రం కోసం నిరంతరం తపించి పని చేశారని, తెలంగాణ సమాజం పడే బాధలను అర్థం చేసుకున్నారని,ప్రజల కష్టాల నివారణకు కృషి చేశారని అన్నారు. కోల్ బెల్ట్ ఏరియాలో కార్మికుల గుండెల్లో చిరస్థాయి స్థానం పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో.. కలెక్టరేట్ పరిపాలన అధికారి బి.ప్రకాష్, జిల్లా క్రీడల అధికారి సురేష్,జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి కాకా..





**- ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

రామగుండం డిసెంబర్ 22, (నిజం న్యూస్)రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ కాకా వెంకటస్వామి 11వ వర్ధంతి సందర్భంగా..జి.యం ఆఫీస్ వద్ద గల కాకా విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా..ఎమ్మెల్యే మాట్లాడుతూ,అణగారిన వర్గాల ఆశాజ్యోతి,పేదల పెన్నిధి,ఎంతో మంది నిరుపేదలకు గూడు కల్పించిన తెలంగాణ ముద్దుబిడ్డ,మాజీ కేంద్ర మంత్రి మరియు పెద్దపల్లి మాజీ పార్లమెంటు సభ్యులు కీ.శే.కాకా వెంకటస్వామి ప్రజాహిత సేవలతో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు.కాకా వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా..వారికి హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# శ్రీ నలంద పాఠశాలలో ఘనంగా జరుపుకున్న జాతీయ గణిత దినోత్సవ వేడుకలు




**- గణిత శాస్త్ర నమూనాలను, రంగవల్లులను ప్రదర్శించిన విద్యార్థులు**
**- ఆనందాన్ని వ్యక్తపరిచిన విద్యార్థుల తల్లిదండ్రులు**

తొర్రూర్ టౌన్ డిసెంబర్ 22(నిజం చెపుతాం)తొర్రూర్ పట్టణం కేంద్రంలో గల శ్రీ నలంద పాఠశాలలో గణిత శాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాసాలు, క్విజ్, వ్యాసరచన పోటీలు, వివిధ రకాల గణిత శాస్త్ర నమూనా చిత్రపటాలు, రంగోలి, చిత్రలేఖనం వంటి పోటీలు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ పాలడుగుల రవీందర్ మాట్లాడుతూ గణిత శాస్త్ర మేధావి అయిన శ్రీనివాస రామానుజన్ గొప్పతనంను తెలియపరుస్తూ గణిత శాస్త్రం అనేది మదర్ ఆఫ్ ఆల్ సైన్సెస్ అన్నారు. విద్యార్థులు అలాంటి మేధావులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పాఠశాల గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు అకాడమిక్ డి యాకన్న మాట్లాడుతూ విద్యార్థులు చాలామంది గణితం అంటేనే భయపడుతున్నారని, వాటి మెలకువలను నేర్చుకుంటే మిగతా అన్ని విషయాల కన్నా గణితాన్ని ఎంతో సులభంగా నేర్చుకోవచ్చని చెప్పారు. పాఠశాలలో నిర్వహించిన పలు పోటీల్లో విజేతలకు బహుమతులను పాఠశాల ప్రిన్సిపాల్ పాలడుగుల రవీందర్ అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, డీజిఎం చేతన్, ఏజీఎం పద్మాకర్, జెడిఎసి శివ కోటేశ్వరరావు, అకాడమిక్ డీన్ యాకన్న, సి ఇంచార్జ్ శ్రీనివాస్, ప్రైమరీ కోఆర్డినేటర్ అశ్విని, ప్రైమరీ ఇన్చార్జ్ పుష్ప, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి శ్వేతారెడ్డి, గణితశాస్త్ర ఉపాధ్యాయులు శ్రీపాల్, సంహితరాణి,మమత ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా గణిత దినోత్సవ సంబరాలు



మహబూబాబాద్,22, డిసెంబర్, జిల్లా ప్రతినిధి(నిజం న్యూస్) మహబూబాబాద్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సుమారు 150 గణిత నమూనాలను ప్రదర్శించి, వాటి ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పురం భూపాల్ రెడ్డి, డైరెక్టర్ ఆవుల శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ పురం ప్రీతి రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పాఠశాలలో గణిత దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్□కు చెందిన 1729 సంఖ్య విశిష్టతను వివరించారు. అలాగే ఆర్యభట్ట, బ్రహ్మగుప్త, భాస్కరాచార్యులు, యూక్లిడ్, శకుంతలా దేవి వంటి గొప్ప గణిత శాస్త్రవేత్తల సేవలను గుర్తు చేశారుమ్యాథ్స్ అన్ని సబ్జెక్టుల కంటే సులభమైనదని, విద్యార్థులు కొద్దిగా ఆసక్తి చూపితే గణితంలో పట్టు సాధించడంతో పాటు ఇతర విషయాల్లో కూడా రాణించగలరని తెలిపారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయ బృందానికి గణిత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్‌గా డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ప్రమాణ స్వీకారం







**- 34వ ఇంటర్నేషనల్ వాకర్స్ కన్వెన్షన్‌లో అరుదైన గౌరవం**

నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 22(నిజం న్యూస్)ఈ నెల 20, 21 తేదీలలో విశాఖపట్నంలో ఘనంగా నిర్వహించిన 34వ ఇంటర్నేషనల్ వాకర్స్ కన్వెన్షన్ సందర్భంగా డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్□గా ప్రమాణ స్వీకారం చేశారు.డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ గారు 2019వ సంవత్సరం నుండి నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా కొనసాగుతూ, వాకర్స్ ఇంటర్నేషనల్□లో వివిధ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. ఈ క్రమంలో ఆయనడిప్యూటీ గవర్నర్□గా,క్యాబినెట్ సెక్రటరీగాపలువురు ప్రజాయుత, సామాజిక సేవా కార్యక్రమాలకు నాయకత్వం వహించారు.సామాజిక సేవా రంగంలో ఆయన అందించిన విశేష సేవలను గుర్తించిన వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ, డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ గారిని వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్□గా ఏకగ్రీవంగా ఎన్నుకుంది.ఈ సందర్భంగా డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ,తనను ఈ పదవికి ఎంపిక చేయడంలో సహకరించినవాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు డా. రవిరాజు గారికి,వరంగల్ జిల్లా వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు దేశిని లక్ష్మీనారాయణ గౌడ్, తడక కుమారస్వామి, ఎల్ల గౌడ్, జంగా గోపాల్ రెడ్డి గార్లకుఅలాగే వాకర్స్ అసోసియేషన్□కు చెందిన అన్ని స్థాయిల బాధ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే రోజుల్లో వాకర్స్ ఇంటర్నేషనల్ ద్వారా మరిన్ని ప్రజాయుత, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి, సంస్థ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు

# జాతీయ ఎంబీసీ ఆత్మ గౌరవ దినంగా జరుపుకుందాం

**- బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు**



జడ్చర్ల డిసెంబర్ 22 (నిజం చెపుతాం)భారతరత్న ,బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజును పురస్కరించుకొని ప్రెస్ క్లబ్ మహబూబ్ నగర్ లో బీసీ సమాజ్ ఆధ్వర్యంలో ఈరోజు జాతీయ ఎంబీసీ ఆత్మగౌరవ దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు మాట్లాడుతూ భారతదేశంలో రిజర్వేషన్లకు ఆధ్యునిగా బీహార్ రాజకీయాల్లోనే కాకుండా దేశ రాజకీయాల్లో కొత్త ఒరవడి సృష్టించిన కర్పూరి ఠాకూర్ ఒకవైపు అగ్రవర్ణాలు మరో వైపు బీసీల్లోని కొన్ని పెత్తందారి కులాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప మహనీయుడన్నారు..కర్పూరి ఠాకూర్ ఆశయాలను నెరవేర్చాలని, ఆయన అడుగుజాడల్లో నడిచి రాజ్యాధికారం సాధించుకోవాలని,రెండుసార్లు బీహార్ ముఖ్యమంత్రిగా పని చేసిన ఆయన సామాన్య జీతం అందరికీ ఆదర్శం అన్నారు.విశ్రాంత డిఇఓ విజయకుమార్ మాట్లాడుతూ కర్పూరి ఠాకూర రూపొందించిన రిజర్వేషన్ల విధానమే కర్పూరి ఠాగూర్ ఫార్ములాగా ప్రసిద్ధి చెందిందని, ఆనాడే 26 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన మహనీయుడని తదుపరి కాలంలో మండల కమిషన్ కు నమూనాగా కూడా అదే నిలిచిందన్నారు.కుల సంఘ పెద్దలు మాట్లాడుతూ బడుగు వర్గాల గుండెచప్పుడుగా భారతీయ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన కర్పూరి ఠాగూర్ ను జన నాయక్ గా కీర్తించడమే కాకుండా భారత ప్రభుత్వం భారతరత్నతో గౌరవించడం గొప్ప విషయమని కొనియాడారు..ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కన్వీనర్ బెక్కం జనార్ధన్ ,బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ సాగర్ నాయకులు కోరమోని వెంకటయ్య, రవి ముదిరాజ్ , వెంకటస్వామి, సత్యశీల సాగర్,బీసీ సమాజ్ బాధ్యులు శ్రీనివాస్ సాగర్, పాలమూరు వెంకటేష్ గౌడ్, ఆంజనేయులు,దుర్గేష్ బీసీ సంఘాల నాయకులు బుగ్గన్న, డీకే నాయి, అశ్విని సత్యం, ఫకీర్ జహంగీర్ భాషా,బాలరాజు, నరసింహులు,మల్లేష్,వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు..

# నర్సంపేట సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ కుమారస్వామి టీజీసీఈటీ-2026 నోటిఫికేషన్ ప్రకారం 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ప్రవేశాల ప్రకటన.

నర్సంపేట 22 డిసెంబర్ 2025 (నిజం చెపుతాం న్యూస్ ):తెలంగాణ రాష్ట్ర గిరిజన గురుకుల విద్యాలయాల సంస్థ (౦+టాఔ=జు×ూ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న లిఉమ్మడి గురుకుల ప్రవేశ పరీక్ష (౦+ జజు-2026)లికు సంబంధించిన నోటిఫికేషన్ విడుదలైనట్లు ౦+టాఔ=జు×ూ బాయ్స్ జూనియర్ కాలేజ్, నర్సంపేట ప్రిన్సిపాల్ కుమారస్వామి తెలిపారు.

# ప్రజాసేవే లక్ష్యంగా ప్రమాణస్వీకారం చేసిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు. తెలియజేసిన ఏఎంసి డైరెక్టర్



జడ్చర్ల డిసెంబర్ 22, (నిజం చెపుతాం) గంగాపురం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజల విశ్వాసాన్ని పొంది, సర్పంచుగా ఉప సర్పంచ్ గా మరియు వార్డు సభ్యునుగా ఎన్నికై ప్రమాణస్వీకారం చేసిన వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని కాంగ్రెస్ నాయకుడు ఏఎంసీ డైరెక్టర్ కాజా పాషా అన్నారు. ప్రజలు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వంచించకుండా రాజకీయాలకు అతీతంగా, ప్రజాసేవే ధ్యేయంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. త్రాగునీరు, పారిశుద్ధ్య, విద్య, ఆరోగ్యం, రహదారులు, ఉపాధి అవకాశాల వంటి ప్రాథమిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుని చేరేలా పారదర్శకంగా అమలు చేయాలని అభిప్రాయపడ్డారు. అవినీతి, వివక్షకు తావులేకుండా న్యాయం, సమానత్వంతో పాలన సాగించాలని అన్నారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దడంలో మీరు విజయం సాధించాలని కోరుకుంటూ, ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్ కు మరియు వార్డు మెంబర్లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా కాకా వెంకటస్వామి వర్ధంతి వేడుకలు

**- సేవ, క్రమశిక్షణ, నైతికతకు జి. వెంకటస్వామి జీవితం నిదర్శనం ఏ.అర్. డిఎస్పీ. శ్రీనివాస్**




మహబూబాబాద్,22, డిసెంబర్, జిల్లా ప్రతినిధి ( నిజం న్యూస్) కాక జి వెంకటస్వామి వర్ధంతి వేడుకలను ఈరోజు మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఏ.అర్. డిఎస్పీ శ్రీనివాస్, పోలీస్ అధికారులు గాంధీ చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్బంగా మాట్లాడుతూ సేవ, క్రమశిక్షణ, నైతికతకు జి. వెంకటస్వామి జీవితం నిదర్శనం అన్నారు. సుదీర్ఘకాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని, ఆయన సేవలను గుర్తిస్తూ నిరంతరం స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహిస్తోందని అన్నారుఈకార్యక్రమంలో డిఎస్పీ గంద్రతి మోహన్, ఎస్.బి ఇన్స్పెక్టర్ నరేందర్, అర్.ఐ లు సోములు, అనిల్, నాగేశ్వర్రావు స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# టేకులకుంట తండ గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రమాణస్వీకారం

**- ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు**





నెక్కొండ 22 డిసెంబర్ 2025 (నిజం చెపుతాం న్యూస్) నెక్కొండ మండలం టేకులకుంట తండ గ్రామ పంచాయతీకి ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ మాలోత్ విజయ, ఉపసర్పంచ్ తేజవత్ లత-రవితో పాటు వార్డ్ సభ్యులు సోమవారం ఘనంగా ప్రమాణస్వీకారం చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులుగా లకావత్ సుమన్, మాలోత్ శ్రీను, భూక్యా మమత-వెంకన్న, భూక్యా సురేష్, సార్కి, సునీత, ఆగమ్మ ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఎంపీడీఓ లావణ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ హాజరై నూతన పాలకవర్గంతో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ మాలోత్ విజయ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని, తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పాటిస్తామని తెలిపారు. ఉపసర్పంచ్ తేజవత్ లత-రవి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి పాలకవర్గం సమిష్టిగా కృషి చేస్తుందని పేర్కొన్నారు.గ్రామ ప్రజలు నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏకగ్రీవ ఎన్నిక గ్రామంలో ఐక్యతను చాటిందని గ్రామ పెద్దలు అభినందించారు.


# మాజీఎంపీపీనిత్యానందంని పరామర్శించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



జడ్చర్ల డిసెంబర్ 22, (నిజం చెపుతాం) మండల మాజీ ఎంపీపీ నిత్యానందం హార్ట్ ఎటాక్□కు గురై మహబూబ్□నగర్ జిల్లా కేంద్రంలోని ప్రణయ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి నేడు ఆసుపత్రికి వెళ్లి నిత్యానందం గారిని పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వైద్యులను సంప్రదించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. నిత్యానందం గారు త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నర్సింహులు కౌన్సిలర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమ రెసిడెన్షియల్ గురుకులాల విద్యాసంస్థల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**- రీజనల్ కోఆర్డినేటర్ పి. రత్నకుమారి**



మహబూబాబాద్,డిసెంబర్.22.జిల్లా ప్రతినిధి(నిజం న్యూస్) మహబూబాద్ రీజియన్ సాంఘిక గిరిజన, బీసీ, సాధారణ, వెనుకబడిన సంక్షేమ రెసిడెన్షియల్ గురుకులాల విద్యాసంస్థల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి ప్రవేశాలకు అదేవిధంగా, 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఉన్న బ్యాక్ లాగ్ ఖాళీల ప్రవేశానికి గురుకులాల్లో భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నారని రీజనల్ కోఆర్డినేటర్ పి. రత్నకుమారి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.కావున అర్హులైన విద్యార్థినీ విద్యార్థులు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ.టీజీసెట్.చాగ్.గోవ్.ఇన్ వెబ్ సైట్ ద్వారా రూపాయలు 100/- చెల్లించి తేదీ 21-01-2026 లోగా దరఖాస్తులు సమీపంలో ఉన్న మీ సేవలో లేక ఆన్లైన్ సెంటర్లో అప్లై చేయవలసిందిగా కోరారు.

# ప్రజాసేవే లక్ష్యంగా ప్రమాణస్వీకారం చేసిన సర్పంచ్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు. తెలియజేసిన బిజెపి నాయకులు



జడ్చర్ల డిసెంబర్ 22, (నిజం చెపుతాం)గొల్లపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజల విశ్వాసాన్ని పొంది, సర్పంచుగా ఎన్నికై ప్రమాణస్వీకారం చేసిన ఎడ్ల కీర్తి కి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని బిజెపి పట్టణ అధ్యక్షుడు అమర్నాథ్ గౌడ్ అన్నారు. ప్రజలు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వంచించకుండా రాజకీయాలకు అతీతంగా, ప్రజాసేవే ధ్యేయంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. త్రాగునీరు, పారిశుద్ధ్య, విద్య, ఆరోగ్యం, రహదారులు, ఉపాధి అవకాశాల వంటి ప్రాథమిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుని చేరేలా పారదర్శకంగా అమలు చేయాలని అభిప్రాయపడ్డారు. అవినీతి, వివక్షకు తావులేకుండా న్యాయం, సమానత్వంతో పాలన సాగించాలని అన్నారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దడంలో మీరు విజయం సాధించాలని కోరుకుంటూ, ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్ కుహృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు అమర్నాథ్ గౌడ్ బిజెపి కిసాన్ మోర్చా నాయకులు ఎంబి బాలకృష్ణ మహిళా నాయకురాలు సాహితీ రెడ్డి బిజెపి నాయకులు బుక్క నవీన్ తదితరులు పాల్గొన్నారు

# గార్ల మండల కేంద్రమైన గార్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ పాలక వర్గం ప్రమాణ స్వీకారం




గార్ల, డిసెంబర్ 22,నిజం న్యూస్:- మండల కేంద్రమైన గార్ల మేజర్ గ్రామపంచాయతీ, ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా, గార్ల సర్పంచ్ బానోతు పార్వతి ప్రమాణ స్వీకార అనంతరం గెలిపించిన, ప్రజలను ఉద్దేశించి, గార్ల మండలంలోని ప్రధాన సమస్యల కొరకు పరిష్కారం కొరకు స్థానిక ఎమ్మెల్యే ఎంపీ ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రుల దృష్టికి తీసుకు వెళుతూ స్థానిక కాంగ్రెస్ మండల నాయకత్వంతో పరిష్కారం కొరకు కృషి చేస్తానని ప్రసంగించిన గార్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి బానోత్ పార్వతి ప్రమాణ స్వీకార అనంతరం ప్రసంగించారు. మీరుతో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# యన్మన గశీడ్ల గ్రామ సర్పంచిని సన్మానించిన మున్సిపల్ మాజీ చైర్పర్సన్ లక్ష్మీ రవీందర్ .



జడ్చర్ల డిసెంబర్ 22, (నిజం చెపుతాం) మున్సిపల్ మాజీ చైర్పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ , సోమవారం సర్పంచుల ప్రమాణ స్వీకారం సందర్భంగా నవాబ్ పేట్ మండలం యన్మన గండ్ల గ్రామం లో బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గ్రామ సర్పంచ్ గా బారి మెజారిటీతో విజయం సాధించి నేడు ప్రమాణ స్వీకారం చేసిన, మల్లారి రంజిత్ కుమార్ గౌడ్ కి, వార్డు సభ్యులకు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకారం చేసిన గ్రామ సర్పంచ్ జన్నె రవీందర్ కొలువుదిరిన గ్రామ ప్రజ ప్రతినిధులు





ప్రమాణ స్వీకారం చేసిన గ్రామ సర్పంచ్ జన్నె రవీందర్ కొలువుదిరిన గ్రావేలేరు డిసెంబర్22(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా మండలం అక్కన్నపేట కన్నారం గ్రామ సర్పంచ్ గా జన్నె రవీందర్ ఉప సర్పంచ్ చెప్యాల బుచ్చమ్మ వార్డు మెంబెర్స్ గొడుగు వజ్రమ్మ, జక్కుల, హేమలత, సింగారపు కవిత, ఆవుల మల్లేష్, సందవేని, మమత, సందవేని రజిత, మహమ్మద్ హాజీమియా, డప్పు స్వరూప రుద్రారపు నవీన్, అక్కన్నపేట ఇంచార్జి గుగులోత్ రంగనాయక్ ప్రజ ప్రతినిధుల చేత సోమవారం రోజున ప్రమాణస్వీకారం చేయించడం జరిగింది.కన్నారం గ్రామ సర్పంచ్ రవీందర్ ను గ్రామ కార్యదర్శి రవీందర్ ను గ్రామ సిబ్బందిని డప్పు నాగరాజు సన్మానం చేయడం జరిగింది, అనంతరం సర్పంచ్ రవీందర్ ను ఇచ్చుల్లపల్లి గ్రామ వాస్తవ్యులు మిడిదొడ్డి రమేష్, క్రాంతికుమార్, శ్రీధర్ బాబు శాలువాతో సన్మానం చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రవీందర్, గ్రామ శాఖ అధ్యక్షులు చందర్,కాంగ్రెస్ కార్యకర్తలు మద్దిక మల్లయ్య, ఎలాబోయినకొమురయ్య, కాసగోని రాజేందర్,రాజాక్ పాషా, మల్లం అజయ్,మాజీ ఉపసర్పంచ్ వేముల ప్రసాద్,మాజీ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్ వడ్డెపెల్లి శ్రీనివాస్ యూత్ అధ్యక్షులు ముక్కెర సాంబరాజ్, గ్రామస్తులు పెద్ద ఎత్తున ప్రమాణస్వీకారంలో పాల్గొన్నారు.మ ప్రజ ప్రతినిధులు

# వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజుగార్ మిషన్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలి

**- అఖిల భారత రైతు-కూలీ సంఘం అధ్యక్షుడు కోడి సోమన్న ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి అనంతరెడ్డి డిమాండ్**





మహబూబాబాద్, 22,డిసెంబర్, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి కొత్తగా ఆమోదించిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజుగార్ అండ్ అజీవిక మిషన్ (వీబీజీ–రామ్) ను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని అఖిల భారత రైతు–కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేసింది. సోమవారం మహబూబాబాద్లోని సంఘ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఈ అంశంపై చర్చించి, జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్స్ కోడి సోమన్న, కోమటిరెడ్డి అనంతరెడ్డి మాట్లాడుతూ, 2005లో అమల్లోకి వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, 2025 డిసెంబర్ 18న అర్ధరాత్రి వేళ పార్లమెంట్లో విస్తృత చర్చకు అవకాశం ఇవ్వకుండా, ప్రతిపక్షాల నిరసనల మధ్య అప్రజాస్వామికంగా ఈ బిల్లును కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం శోచనీయమన్నారు ఈ బిల్లులోని నిబంధనలు గ్రామీణ ఉపాధిని పూర్తిగా రద్దు చేసే దిశగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నరేగా చట్టంతో పాటు దానికి అనుబంధంగా ఉన్న పథకాలు, మార్గదర్శకాలు రద్దయ్యే ప్రమాదం ఉందన్నారు గ్రామసభలు, రాష్ట్ర ప్రభుత్వాల పాత్రను తగ్గిస్తూ, ఆర్థిక భారాన్ని మోపి, కేంద్రం ఇష్టానుసారంగా వ్యవహరించే విధంగా ఈ మిషన్ రూపొందించబడిందని విమర్శించారు గ్రామీణ రైతాంగం, వ్యవసాయ కూలీల ఉపాధి హామీలకు ఇది తీవ్రమైన ముప్పుగా మారుతుందని పేర్కొంటూ, ఈ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా రైతులు, కూలీలను సమీకరించి ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కామ్రేడ్స్ బండపల్లి వెంకటేశ్వర్లు, బానోతు ఊక్లా నాయక్, పోలూరి శ్రీనివాసరావు, సనప పొమ్మయ్య, కోరం గణేష్, రామచంద్రయ్య, బాణాల వెంకటరెడ్డి, మట్టపల్లి అంజయ్య, అలాగే కే. భాస్కర్ రెడ్డి, కుంజ వసంతక్క, షేక్ మౌలానా, సైదులు, హమీద్, దేవరపల్లి నర్సిరెడ్డి, వంగూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రాజేశ్వర్రావుపల్లి గ్రామ సర్పంచ్ గా బొజ్జ సుమలత కృష్ణంరాజు ప్రమాణ స్వీకారం

నర్సంపేట,రాజేశ్వర్రావుపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 22: నర్సంపేట మండలం రాజేశ్వర్రావుపల్లి గ్రామ పంచాయితీ ఎన్నికల్లో స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి గా విజయం సాధించిన బొజ్జ సుమలత కృష్ణంరాజు సోమవారం గ్రామ కార్యదర్శి రజియా బేగం సమక్షంలో గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం సర్పంచ్ బొజ్జ సుమలత కృష్ణంరాజు మాట్లాడుతూ... నా గెలుపుకు సహకరించిన నా రాజేశ్వర్రావుపల్లి గ్రామస్తులకు నేను ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాను. నా ఆశయ సాధన కై గ్రామం అభివృద్ధి కొరకు పూర్తి భాద్యత వహిస్తానని గ్రామ ప్రజల సమక్షంలో తెలియజేస్తున్నానని తెలిపారు. కార్యక్రమం లో కారోబార్ పిట్టల కోటి, గ్రామ కార్యదర్శి రజియా బేగం, నూతనంగా ఎంపికైన వార్డ్ మెంబెర్స్ రెడ్డి గణేష్, మొటం



హరీష్,కీసరి రంజిత్, బొజ్జ హరిత,కీసరి స్రవంతి, భూషబోయిన సురేష్, తాటికొండ గణేష్, వీరమళ్ళ రాజశేఖర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# గోవిందరావుపేట మండల నూతన సర్పంచుల ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకట కృష్ణ

**- నూతనంగా ప్రమాణ స్వీకారం మరియు పదవీ బాధ్యతలు చేపడుతున్న సర్పంచులను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు**





గోవిందరావుపేట ప్రతినిధి డిసెంబర్ 22 (నిజం చెపుతాం)గోవిందరావుపేట మండలంలోని మచ్చాపూర్, కర్లపల్లి, లక్ష్మీపురం, గోవిందరావుపేట గ్రామాల పంచాయతీల నూతన సర్పంచుల ప్రమాణ స్వీకార మహోత్సవంలో గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ నూతనంగా ఎన్నికైన సర్పంచులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వెంకటకృష్ణ మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల్లో పాల్గొని ప్రజా సేవ చేయాలని ప్రజల సమస్యలను తొలగించాలని గ్రామపంచాయతీ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు మంత్రి సీతక్క ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ అడుగుజాడల్లో అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాం నాయక్, పులుగుజు వెంకన్న, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి, నూతన సర్పంచులు గా జంపాల ప్రభాకర్,లావుడియా జోగా,లాకావత్ జమ్మిలాల్ పెండకట్ల విజయ, ఉపసర్పంచ్ పెండం శ్రీకాంత్,తో పాటు గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల గ్రామ నాయకులు ప్రజాప్రతినిధులు యూత్ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు

# ఏటిగడ్డ తండాలో గుడుంబా స్థావరాలపై దాడులు





**- గుడుంబా తయారు చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి**

మహబూబాబాద్, 22,డిసెంబర్, క్రైం రిపోర్టర్ (నిజం న్యూస్)సోమవారం మహబూబాబాద్ పట్టణ పరిధిలోని ఏటిగడ్డ తండాలో గుడుంబా స్థావరాలపై మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. తండా శివారులో గుట్టు చప్పుడు కాకుండా గుడుంబా తయారు చేస్తున్నారని తెలుసుకొని ఆకస్మికంగా దాడులు చేశారు. ఈ తనిఖీల్లో తండావాసి ఐన బానోత్ మోహన్,తండ్రి,ఈర్య అనే వ్యక్తి దగ్గర 5 లీటర్ల తయారుచేసిన గుడుంబాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని మరియు 200 లీటర్ల బెల్లం పానకాన్ని , సామగ్రిని ధ్వంసం చేశారు. అనంతరం తండావాసులతో ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో గుడుంబా తయారు చేసినా, విక్రయించినా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గుడుంబా అమ్మేవారిపై నిరంతరం నిఘా ఉంచుతామన్నారు. ఈ తనిఖీల్లో టౌన్ ఎస్ ఐ టి. ప్రశాంత్ బాబు మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది రాంబాబు, రఘురామ్, సురేష్ లు పాల్గొన్నారు.

# డఫ్ఫోడిల్స్ పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు







నర్సంపేట, డిసెంబర్ 22: నర్సంపేట మండల కేంద్రంలోని మల్లంపల్లి రోడ్డుపై ఉన్న డఫ్ఫోడిల్స్ పాఠశాల హైస్కూల్‌లో గణిత శాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే గణిత శాస్త్ర నమూనాలు, చార్ట్‌లు, రంగవల్లులు ప్రదర్శించగా, అవి అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు ఉపన్యాసాలు, క్విజ్, వ్యాస రచన, చిత్రలేఖనం వంటి పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డఫ్ఫోడిల్స్ పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ పాల్గొని మాట్లాడుతూ, గణిత శాస్త్రం అన్ని శాస్త్రాలకు మూలమని పేర్కొన్నారు. విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ లాంటి మహానుభావులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ జుబేద్ ఖాన్ మాట్లాడుతూ, గణితంపై ఉన్న భయాన్ని తొలగించుకుని మెలకువలతో నేర్చుకుంటే గణితం ఎంతో సులభమవుతుందని తెలిపారుఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దుంపెల్లి గూడెం గ్రామపంచాయతీ పాలకవర్గం ఘనంగా ప్రమాణ స్వీకారం





గోవిందరావుపేట ప్రతినిధి డిసెంబర్ 22 (నిజం చెపుతాం) గోవిందరావుపేట మండలం దుంపపల్లిగూడెం గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజల విశ్వాసాన్ని పొంది సర్పంచిగా ఎన్నికైన బానోతు సీతారాం మరియు ఉపసర్పంచిగా బండి రాజశేఖర్ మరియు వార్డు మెంబర్లు ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు అనంతరం సర్పంచ్ బానోత్ సీతారాం మాట్లాడుతూ నా గెలుపుకు సహకరించిన దుంపెల్లిగూడెం గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు గ్రామం అభివృద్ధి కొరకు అహర్నిశలు పాటు పడతానని బాధ్యతగా వ్యవహరిస్తానని గ్రామ ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని రాజకీయాలకు అతీతంగా ప్రజాసేవ ధ్యేయంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని త్రాగునీరు,పారిశుధ్యం, రోడ్లు, మురుగు కాలువలు పంచాయతీ పాలకవర్గం గ్రామస్తుల సమక్షంలో సమస్యలు గుర్తించి అందరి సహకారంతో పరిష్కారానికి కృషి చేస్తా అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద చేరుకుని శుభాకాంక్షలు తెలిపారు

# అక్రమ కేసులను ఎత్తివేయాలి





ఇల్లంతకుంట డిసెంబర్ 22(నిజం చెపుతాం) గత టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోఉన్నప్పుడు కాంగ్రెస్ కార్యకర్తల పై అక్రమంగా కేసులు పెట్టడం జరిగింది సోమవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు కావడం జరిగింది ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న మాపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయడం లేదు ప్రభుత్వం చొరవ తీసుకొని ఇట్టి అక్రమ కేసులను వెంటనే తొలగించాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో మానకొండూరు అధికార ప్రతినిధి పసుల వెంకటి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాట్ల వీరేశం ఎం.డి జమాల్ గూడ నరేందర్ రెడ్డి జుట్టు నగేష్ ఎండి గాలిం పరశురాములు కనకయ్య తదితరులు పాల్గొన్నారు

# క్రికెట్ కు గుడ్ బై చెప్పిన కృష్ణప్ప గౌతమ్

భారత క్రికెటర్, కర్ణాటక ఆల్‌రౌండర్ కృష్ణప్ప గౌతమ్ తన ప్రొఫెషనల్ క్రికెట్ కెరీర్‌కు ముగింపు పలికాడు. సోమవారం అన్ని ఫార్మాట్ల నుంచి రిటైర్ అవుతున్నట్లు అధికారికంగా ప్రకటించాడు. బెంగళూరులోని కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ మీడియా లాంజ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఈ నిర్ణయాన్ని వెల్లడించాడు. ఈ కార్యక్రమానికి కేఎస్‌సీఏ అధ్యక్షుడు వెంకటేశ్ ప్రసాద్, ఉపాధ్యక్షుడు సుజిత్ సోమసుందర్, కార్యదర్శి సంతోష్ మీనన్ హాజరయ్యాడు37 ఏళ్ల గౌతమ్, 2021 జూలై 23న శ్రీలంకపై తన ఏకైక అంతర్జాతీయ వన్డే మ్యాచ్ ఆడారు. ఆ మ్యాచ్‌లో వికెట్ కీపర్ మినోద్ భానుకను ఔట్ చేసి తన ఏకైక అంతర్జాతీయ వికెట్‌ను ఖాతాలో వేసుకున్నాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ద్వారా కృష్ణప్ప గౌతమ్ దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాడు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్




ఇల్లంతకుంట డిసెంబర్ 22(నిజం చెపుతాం) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాచారం విద్యార్థినీ విద్యార్థులు వివిధ రకాలైన తిను పదార్థాలను తయారుచేసి పాఠశాలల్లో ప్రదర్శించి సామూహిక భోజనం చేయడం జరిగింది . ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణి మాట్లాడుతూ పౌష్టిక ఆహారం వలన విద్యార్థిని విద్యార్థులు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంటారని విద్యార్థినీ విద్యార్థులు న్యూట్రిషన్ ఫుడ్ తీసుకోవాలని తీసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తూముకుంట నరేందర్ రెడ్డి శ్రీను, సురేష్, శ్రీనివాస్,సంజీవ్ శ్రావణ్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# మడుగుగల్, అయోధ్య గ్రామాల్లో నూతన సర్పంచులు-వార్డ్ మెంబర్ల ప్రమాణ స్వీకారం




మహబూబాబాద్, 22,డిసెంబర్, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)మహబూబాబాద్ మండలంలోని మడుగుగల్, అయోధ్య గ్రామాల్లో సోమవారం నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డ్ మెంబర్లతో ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్గా విధులు నిర్వహించిన ఎమ్మార్వో చంద్ర రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు ప్రతి గ్రామంలో సర్పంచులు, వార్డ్ మెంబర్లు చట్టబద్ధంగా విధులు నిర్వహిస్తామని ప్రమాణం చేశారు. చట్టానికి, రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా పాలన చేయబోమని అధికారులు, ప్రజల సమక్షంలో ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాలలో పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు హాజరై వీక్షించారు. నూతనంగా ప్రథమ పౌరులుగా బాధ్యతలు చేపట్టిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డ్ మెంబర్లు ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు.

# జగ్గుతండా సర్పంచ్ గా బొల్లి జయంతివెంకటకృష్ణ ప్రమాణ స్వీకారం




**-ఉప సర్పంచ్ గా గుంజ వీరస్వామి.**

బయ్యారం:డిసెంబర్.22.(నిజం చెపుతాం)బయ్యారం మండలంలోని జగ్గుతండా పంచాయతీ సర్పంచ్ గా బొల్లి జయంతి వెంకటకృష్ణ,ఉప సర్పంచ్ గా గుంజా వీరస్వామి,వార్డు సభ్యుల చేత పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ లక్ష్మణరావు సోమవారం ప్రమాణస్వీకార కార్యక్రమం జగ్గుతండా పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ఉపసర్పంచ్ గా గుంజా వీరస్వామి రెండోసారి పదవిని చేపట్టగా మిగతా సభ్యులు మొదటిసారిగా పంచాయతీకి ఎన్నికైనట్లు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ మాట్లాడుతూ ప్రణాళిక పద్ధతిలో జగ్గుతండా అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని,గ్రామ పంచాయతీ పరిధిలో మురుగు కాలువలు, అంతర్గత రహదారులు,విద్యుత్తు, తాగునీరు వంటి మౌలిక వసతులకు శాశ్వత పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పని చేస్తానని అన్నారు.జగ్గుతండా ప్రజలు మాకు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ వారికి ఎల్లవేళలా సేవలు అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. పంచాయతీ అభివృద్ధికి కృషిచేసి అందరి మన్నాలను పొందుతామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఉష,జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మి,అంగిరేకుల లలిత,ఈసం పావని,కంద్రతి యాకేష్,బానోత్ స్వాతి, మక్కల దుర్గారావు,వట్టం సావిత్రి,గుగులోత్ రూపేస్,ధర్మాషోత్ కవిత,రాఘవేంద్ర,అంగిరేకుల నాగేశ్వరావు,సూరం సుధాకర్ రెడ్డి,నాగేందర్,యాల్లవుల మల్లయ్య,కురియాల చంద్రయ్య,మౌలానా,గుర్రం పూర్ణయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా పంచాయతీల నూతన పాలకవర్గం ప్రమాణం




రాజపేట,డిసెంబర్ 22(నిజంచెపుతాం) స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజపేట మండలంలో సర్పంచ్ లుగా గెలుపొందిన అభ్యర్థులు సోమవారం పంచాయతీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయా గ్రామ ప్రత్యేక అధికారులు నూతనంగా ఎన్నికైన సర్పంచులు, పాలకవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సర్పంచ్ లకు గ్రామ ప్రత్యేక అధికారులు బాధ్యతలు అప్పగించారు. బసంతపుర్ సర్పంచ్ గా మెండు రత్నమాల, బొందుగులలో పయ్యావుల ఎల్లయ్య, చల్లూరు లో భీమగాని రూప, దూది వెంకటాపురంలో నడిమింటి నరేష్, జాలలో గంధ మల్ల నవనీత నర్సింలు, కొత్తజాల లో ఠాకుర్ లావణ్య, కాల్వపల్లి లో ఇంజ లక్ష్మి, లక్ష్మక్కపల్లి లో ఇండ్ల రాజయ్య,నర్సాపూర్ లో ఏమ్మా శిరీష నాగరాజు, మొల్లగూడెంలో బాలరాజు రెడ్డి, పుట్టగూడెంలో మూడవత్ రాంజీ, రేణికుంటలో కర్రె వెంకటేష్, సోమరంలో గొలుసుల అనూష యాకూబ్, నెమిలలో పులి రాజు, రాజాపేట లో కోయ మధు, కుర్రారంలో బొడ్డు భాస్కర్, కొండ్రెడ్డి చెరువులో ఉప్పరి నరేష్, పాముకుంటలో రంగ నరేష్, రఘునాథపురంలో పల్లె సంతోష్ గౌడ్, బూరుగుపల్లి లో చింతల సంపత్, బేగంపేటలో మంత్రాల అలియాస్ ఇండ్ల అనూష, రాజాపేట ఉపసర్పంచ్ కేదారి గౌడ్, రఘునాథపురం ఉపసర్పంచ్ కలకుంట్ల కళ్యాణి రాజు, వెంకటాపురం ఉపసర్పంచ్ ఇరుదిండ్ల వెంకటేష్, బొందుగుల ఉపసర్పంచ్ ఎండి అబీద్ బాధ్యతలు స్వీకరించారు. ప్రమాణ స్వీకారం అనంతరం గ్రామ ప్రత్యేక అధికారులు శాలువాలతో సర్పంచ్ తో పాటు పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాలకవర్గం మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తామని గ్రామస్తుల సహకారంతో అన్ని రంగాల్లో ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారులు ఎంపీడీవో నాగవేణి, తాసిల్దార్ అనిత, నయాబ్ తాసిల్దార్ వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీవో కిషన్, పశు వైద్యాధికారి కటకం భాస్కర్ వివిధ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వాచ్య తండా నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం



సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 22,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని వాచ్య తండా లో స్థానిక సంస్థలలో గెలుపొందిన సర్పంచ్ శోభా , సుధాకర్,ఉప సర్పంచ్ రాజు నాయక్,వార్డు సభ్యులు ఎమ్మార్వో సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని, రాష్ట్రంలోనే ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్ది, ప్రజా సమస్యలను తీరుస్తామని, తాగు సాగు,పారిశుధ్య,నిర్వహణను విజయవంతంగా నిర్వహిస్తామని పత్రికా ముఖంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, గ్రామ ప్రజలు,తదితరులు, పాల్గొన్నారు.

# పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేసిన నాగుల సత్యనారాయణ



ఆత్మకూర్(ఎం) డిసెంబర్ 22(నిజం చెపుతాం) ఆత్మకూరు మండలం పోతిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నాగుల సత్యనారాయణ సర్పంచ్ గా భారీ మెజార్టీతో గెలుపొందరు వారు మరియు వార్డు సభ్యులు ఈరోజు స్పెషల్ అధికారి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేసే అవకాశం కలిపించారు.ప్రజాసేవ నా లక్ష్యం గ్రామాన్ని అన్నిరంగాలలో ముందుకు తీసుకెళ్తా నా గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన కార్యకర్తలు ఓట్లు వేసిన గ్రామ ప్రజలకు ధన్యవాదములు తెలిపారు.

# సంస్థాన్ నారాయణపురం గ్రామ నూతన సర్పంచ్ గా ఉప్పల విజయలక్ష్మి, లింగస్వామి ప్రమాణ స్వీకారం





సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 22,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణపురం,సర్పంచ్ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్లు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు.మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో ఎంపీడీవో ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు.అదేవిధంగా ఉప సర్పంచ్ గా పల్లె మల్లారెడ్డి,13 మంది వార్డ్ మెంబర్లు ప్రమాణ శ్రీకారం చేశారు.ఈ సందర్భంగా నూతన సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన ఉప్పల విజయలక్ష్మి,లింగస్వామి మాట్లాడుతూ... గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యలు పరిష్కరిస్తానని,మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీకి అధిక నిధులు తీసుకొచ్చే విధంగా కృషిచేసి మండలంలో నారాయణపురం గ్రామాన్ని ఉత్తమ గ్రామపంచాయతీ గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు,పాల్గొన్నారు.

## పల్లెర్ల సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేసిన తండ మంజుల నర్సింహా గౌడ్




ఆత్మకూర్(ఎం)డిసెంబర్ 22(నిజం చెపుతాం) పల్లెర్ల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా గెలుపొందిన తండ మంజుల నర్సింహా గౌడ్ ఉప సర్పంచ్ సరయ్య వార్డు సభ్యులను స్పెషల్ అధికారి శ్యామ్ సుందర్ ప్రమాణ స్వీకారం చేయించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై నమ్మకం తో గెలిపించిన గ్రామ ప్రజలకు ధన్యవాదములు గ్రామ అభివృద్దే లక్ష్యం గా పనిచేస్తా అన్నారు ఈ కార్యక్రమం లో నూతన వార్డు సభ్యులు సుదర్శన్ రాములు కృష్ణ మణికాంత్ నరేందర్ రెడ్డి జ్యోతి భార్గవి మమత రజిత వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్,ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు ఆర్థిక శుభాకాంక్షలు



**- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరు రామచంద్రారెడ్డి,**


మోటకొండూరు: డిసెంబర్ 22(నిజం చెపుతాం)మోటకొండూరు మండల పరిధిలోని అమ్మనబోలు అభినగర్ గ్రామ నూతన సర్పంచులుగా ఎన్నికైన మామిడాల నర్సమ్మ మల్లయ్య,నాయిని అమరావతి,రామచంద్రారెడ్డి,ఉప సర్పంచ్లుగా కోల కృష్ణ గౌడ్,సైరెడ్డి కృష్ణారెడ్డి ఇరు గ్రామాల వార్డు సభ్యుల ప్రమాణస్వీకార మహోత్సవమునకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరు రామచంద్రారెడ్డి,బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చొల్లేడు గ్రామ నూతన సర్పంచ్‌గా కదిరే లింగయ్య ప్రమాణ స్వీకారం




మునుగోడు డిసెంబర్ 22 (నిజం న్యూస్): సర్పంచ్ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. మునుగోడు మండలంలోని చొల్లేడు గ్రామ నూతన సర్పంచ్ గా కడిరె లింగయ్య యాదవ్ స్పెషల్ ఆఫీసర్ సిద్ధార్థ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. అదేవిధంగా ఉప సర్పంచ్ గా వనం అమరావతి ప్రసాద్,9 మంది వార్డ్ మెంబర్లు ప్రమాణ శ్రీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన కదిరే లింగయ్య మాట్లాడుతూ... గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యలు పరిష్కరిస్తానని, గ్రామపంచాయతీకి అధిక నిధులు తీసుకొచ్చే విధంగా కృషిచేసి మండలంలోని చొల్లేడు గ్రామాన్ని ఉత్తమ గ్రామపంచాయతీ గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బుడిగపాక రవి, మాజీ సర్పంచులు గోదల రవీందర్ రెడ్డి, జెనిగల మహేశ్వరి సైదులు, మాజీ ఎంపీటీసీ వనం నిర్మల యాదయ్య, బేరి కృష్ణయ్య, వంగూరి రామచంద్రం, చిలుముల నరసింహ, రుద్రయ్య, వనం ఎంకన్న, వంగూరి అశోక్, బుడిగపాక ఏసు, పంచాయతీ కార్యదర్శి పుష్ప, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# మునుగోడు సర్పంచ్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి


మునుగోడు డిసెంబర్ 22( నిజం న్యూస్): మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ,పాలకవర్గం ప్రమాణస్వీకార కార్యక్రమం వైభవంగా జరిగింది.సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ పాలకవర్గంతో కలిసి ప్రాచీన శివరామ ఆలయములో పూజలు నిర్వహించి, చౌరస్తాలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ప్రమాణస్వీకార కార్యక్రమంలో ...%మీరూ% కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ,నల్లగొండ జిల్లా డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత,,మాజీ డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి, పాల్గొని సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ లతోపాటు ఉప సర్పంచ్ వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు...ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ...గ్రామాల్లో ఆర్థికంగా బలపడిన వ్యక్తులు తమ గ్రామ అభివృద్ధికి సమయం కేటాయించి అభివృద్ధికి పాటుపడాలని కోరారు..ఎన్నికల్లో గెలుపోటములు సహజమని ,ప్రజల మధ్యలో వుండి ప్రజల సమస్యలను పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు..గ్రామ పంచాయతీ అభివృద్ధికి ప్రభుత్వం తరుపున సహకారం అందిస్తామని అన్నారు..సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ మాట్లాడుతూ..గ్రామ పంచాయతీ సర్పంచ్ గా గెలిపించినందుకు గ్రామ ప్రజలకి రుణపడి వుంటాను అన్నారు..గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా అందరినీ కలుపుకొని మునుగోడు గ్రామ పంచాయతీ ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతామని అన్నారు..ప్రత్యేక అధికారి,మునుగోడు సూపరిండెంట్ భాస్కర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి,పాల్వాయి చెన్నారెడ్డి,పాల్వాయి గోవర్ధన్ రెడ్డి,శ్రీరామోజు వెంకటేశ్వర్లు,వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు,యువత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వెలువర్తి గ్రామ నూతన సర్పంచ్ గా చెముడాల అనిత నర్సింగ్ యాదవ్ ప్రమాణ స్వీకారం



వలిగొండ డిసెంబర్ 22 (నిజం చెపుతాం) సర్పంచ్ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. మండలంలోని వెల్వర్తి గ్రామ నూతన సర్పంచ్ గా చెముడాల అనిత నర్సింగ్ యాదవ్ స్పెషల్ ఆఫీసర్ సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. అదేవిధంగా ఉ ప సర్పంచ్ గా బూడిద నాగరాజు,11 మంది వార్డ్ మెంబర్లు ప్రమాణ శ్రీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన చెముడాల అనిత నర్సింగ్ మాట్లాడుతూ... గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యలు పరిష్కరిస్తానని, గ్రామపంచాయతీకి అధిక నిధులు తీసుకొచ్చే విధంగా కృషిచేసి మండలంలోని వెల్వర్తి గ్రామాన్ని ఉత్తమ గ్రామపంచాయతీ గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి, పంచాయతీ కార్యదర్శి వీసం నరేందర్, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన ఇందిరమ్మ గృహాలను ప్రారంభించిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి




మునుగోడు డిసెంబర్ 22 (నిజం న్యూస్): మునుగోడు మండలం చీకటిమామిడి గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ గృహాలను ప్రారంభించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గ్రామానికి చెందిన నిరుపేదలైన మారగొని స్వామి, అనంత రమేష్ లకు మంజూరైన ఇందిరమ్మ గృహాల నిర్మాణం పూర్తి కావడంతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్వయంగా వెళ్లి రిబ్బన్ కట్ చేసి కొబ్బరికాయ కొట్టి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి తో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు...

# బాధ్యతలు తీసుకున్న ప్రజా సర్పంచ్లు

తుర్కపల్లి, డిసెంబర్ 22(నిజం చెపుతాం) : యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రం తో పాటు అన్ని గ్రామాలలో నూతనంగా ఎన్నికైన ప్రజా సర్పంచ్ లు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం రోజు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యత లు తీసుకున్నరు.తుర్కపల్లి సర్పంచ్ గా సోమల్ల వెంకటేశ్,దత్తయిపల్లి సర్పంచ్ గా జెరిపోతుల కరుణాకర్,చిన్నలక్ష్మాపూర్ సర్పంచ్ గా కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి , బద్దు తండా గుగులోత్ కవితా శ్రీనివాస నయక్, దయ్యంబండ తండా వాంకు డోతు సుధాకర్నాయక్, ఇబ్రహింపూర్ మన్నె రజితా తిరుపతిరెడ్డి, మోతీరాంతండా ధరావత్ కమలీహరినాయక్. జేతిరాంతండా భూక్య సంతోష్ నాయక్ , మల్కాపూర్ సొన్నాయిల రఘు, నాగయపల్లి ధరావత్ రాజశేఖర్ నాయక్,బాబ్లుల్ నాయక్ తండా మాడోత్ మంగ్వాధర్మానాయక్, ములకలపల్లి భూక్య భూలీవీరన్న, వెంకటాపురం కర్రె కళ్యాణీ కరుణకార్ గౌడ్,పల్లెపహాడ్ పంగాల ప్రవల్లికా బాలకృష్ణ, వీరారెడ్డిపల్లి తునికి లక్ష్మిరాంరెడ్డి, గొల్లగూడెం ధరావత్ రమేశ్, ధర్మారం ధనావత్ రజనీ సురేందర్ నాయక్ , పెద్దతండా బానోత్ విజయబాబు, కొండాపూర్ శివరాత్రి లావణ్యా జహంగీర్,వాసాలమర్రి సర్పంచ్ దొమ్మాట అనూరాధ బాబు, గంధమల్ల బొత్త రాములు, తిరుమలాపూర్ డొంకెన రేణుకా వెంకటేశ్, రాంపూర్ తండా గుగులోత్ బద్దునాయక్, గోపాలపూర్ పుట్ట సాయిలు, బీల్యాతండా మోతీరాంనాయక్. మాదాపూర్ సీతారాజు, ఇంద్రనగర్ లక్ష్మీ రాంచంద్రయ్య, రుస్తాపూర్ సర్పంచ్ గా సంతోష్ రెడ్డి గుజవాణి కుంట తండా సర్పంచ్ గా దుప్సింగ్ నాయక్ లు ఆయా గ్రామాల ప్రజా సర్పంచు లుగా కొలువుదిరారు.



# కొలువుతీరినా కొత్త పాలక వర్గం



అడ్డగూడూరు డిసెంబర్ 22 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండలం ధర్మారం గ్రామం నుండి మేకల మేరీ ఆనంద్ గ్రామ సర్పంచిగా కత్తుల నరేష్ గ్రామ ఉపసర్పంచిగా మరియు వార్డు మెంబర్లు కప్పల గోపి సంద మంజుల మందుల చంద్రయ్య మందుల మంగ మందుల జానయ్య భురుగుల మైసయ్య కత్తుల మౌనిక (జాల) ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు రావడం జరిగింది ధర్మారం గ్రామ బిడ్డగా మందుల సామేలు సర్పంచ్ ఉప సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లని సన్మానించి వారందరికీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది గ్రామంలో ఉన్న సమస్యలను తమ వంతు బాధ్యతగా తీసుకొని అడ్డగూడూరు మండలంలో ధర్మారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ప్రజలందరికీ హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ మరియు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మునుగోడులో వార్డు నెంబర్లను సన్మానించిన శాలివాహనులు



మునుగోడు డిసెంబర్ 22 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రంలోని శాలివాహన సంఘం ఆధ్వర్యంలో వార్డు నెంబర్ గా గెలుపొందిన వారు యాస రాణి దినేష్, మరియు దొమ్మాటి రాజు వార్డు నెంబర్ గా గెలుపొందినారు కుమ్మరి కుల సంగం తరుపున శాలువా పూలదండలతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు దొమ్మాటి నరసింహ, కార్యదర్శి యాస రాణి సత్యనారాయణ, ఉ పాధ్యక్షుడు ఏరుకొండ లింగయ్య, కోశాధికారి దొమ్మాటి రాజు, మాజీ అధ్యక్షులు దొమ్మాటి వెంకటయ్య, దొమ్మాటి సాయిలు, యాసరాని శీనయ్య, దొమ్మాటి శీను, సభ్యులు దొమ్మాటి పరమేశ, యాస రాణి రవి, దుమాటి నరసింహ, యసరాని లింగయ్య, సిలువేరు సత్యనారాయణ, యాసరాని వెంకన్న, దొమ్మాటి నరేష్ తదితరులు పాల్గొన్నారు...

# సర్పంచ్ గా తోలి ప్రమాణం చేసిన గుజ్జవానికుంట తండా సర్పంచ్ గుగులోత్ దూప్ సింగ్ నాయక్



తుర్కపల్లి, డిసెంబర్ 22(నిజం చెపుతాం) :సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గుజ్జవానికుంట తండా సర్పంచ్ గుగులోత్ దూప్ సింగ్ నాయక్ మాట్లాడుతూ.....నేను పాలించే 5 సంవత్సరాలు మద్యం సెవించను, సెవించే వాళ్ళను ప్రోత్సాహించను అని ప్రమాణం చేశారు.గ్రామ సర్పంచ్ గా మొదటి అడుగు నేను వేస్తున్నాను....నా ఈ అడుగు ఒక మార్పును తెస్తుంది అని ఆశీస్తున్నా అని అన్నారు.ఈరోజుల్లో యువత మద్యానికి బానిసై వాళ్ళ విలువైన జీవితాన్ని ఆగం చేసుకుంటున్నారు. కొందరు యాక్సిడెంట్లలో తమ ప్రాణాలు పోగొట్టుకొని భార్యా పిల్లలకు, మరియు తల్లిదండ్రులకు తీవ్రని క్షోభ మిగిలిస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేస్తూ... ప్రతి వ్యక్తి చెడు వ్యాసనాలకు దూరంగా ఉంటూ గ్రామ అభివృద్ధి కి సహకరించాలని కోరారు.క్

# చొల్లేడు గ్రామ నూతన సర్పంచ్‌గా కదిరే లింగయ్య ప్రమాణ స్వీకారం




మునుగోడు డిసెంబర్ 22 (నిజం న్యూస్): సర్పంచ్ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. మునుగోడు మండలంలోని చొల్లేడు గ్రామ నూతన సర్పంచ్ గా కడిరె లింగయ్య యాదవ్ స్పెషల్ ఆఫీసర్ సిద్ధార్థ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. అదేవిధంగా ఉప సర్పంచ్ గా వనం అమరావతి ప్రసాద్,9 మంది వార్డ్ మెంబర్లు ప్రమాణ శ్రీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన కదిరే లింగయ్య మాట్లాడుతూ... గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యలు పరిష్కరిస్తానని, గ్రామపంచాయతీకి అధిక నిధులు తీసుకొచ్చే విధంగా కృషిచేసి మండలంలోని చొల్లేడు గ్రామాన్ని ఉత్తమ గ్రామపంచాయతీ గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బుడిగపాక రవి, మాజీ సర్పంచులు గోదల రవీందర్ రెడ్డి, జెనిగల మహేశ్వరి సైదులు, మాజీ ఎంపీటీసీ వనం నిర్మల యాదయ్య, బేరి కృష్ణయ్య, వంగూరి రామచంద్రం, చిలుముల నరసింహ, రుద్రయ్య, వనం ఎంకన్న, వంగూరి అశోక్, బుడిగపాక ఏసు, పంచాయతీ కార్యదర్శి పుష్ప, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# సామ నరేందర్ రెడ్డి అనే నేను

**- ఎనిమిదోవ వార్డు మెంబర్ గా ప్రమాణ స్వీకారం చేసిన సామ నరేందర్ రెడ్డి**



ఆత్మకూర్(ఎం) డిసెంబర్ 22(నిజం చెపుతాం) పల్లెర్ల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వార్డు సభ్యులు గా ఎన్నికైన 8వ వార్డు మెంబర్ సామ నరేందర్ రెడ్డి ఈ సందర్భంగా స్పెషల్ అధికారి శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో 8 వ వార్డు మెంబెర్ గా ప్రమాణ స్వీకారం చేసిన సామ నరేందర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన 8వ వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వార్డు లో ఉ న్న ప్రతీ సమస్య పరిష్కారం చేస్తా అని హామీ ఇచ్చారు.

# కొండాపూర్ గ్రామ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం



తుర్కపల్లి,డిసెంబర్ 22,(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల పరిధిలోని కొండాపూర్ లో స్థానిక సంస్థలలో గెలుపొందిన సర్పంచ్ శివరాత్రి లావణ్య జహంగీర్,ఉప సర్పంచ్ గొనె జహంగీర్,వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని, నియోజకవర్గం లోనే ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్ది, ప్రజా సమస్యలను తీరుస్తామని, తాగు సాగు,పారిశుధ్య,నిర్వహణను విజయవంతంగా నిర్వహిస్తామని పత్రికా ముఖంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, గ్రామ ప్రజలు,తదితరులు, పాల్గొన్నారు.

# బంజారా సాంప్రదాయ పద్ధతిలో పుట్టగూడెం సర్పంచ్ రాంజీ ప్రమాణస్వీకారం

రాజపేట, డిసెంబర్22(నిజంచెపుతాం)రాజపేట మండలంలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. పుట్టగూడెం తండాలో సర్పంచ్ రాంజీ నాయక్, స్పెషల్ ఆఫీసర్ నరసింహులు నరసింహులు, పంచాయతీ కార్యదర్శి రాజేష్ ఆధ్వర్యంలో బంజారా సాంప్రదాయ పద్ధతిలో ప్రమాణస్వీకారం కార్యక్రమం నిర్వహించారు.ఉప సర్పంచ్ గా మాలోత్ బద్రి దేవుల నాయక్, వార్డు సభ్యులుగా మాలోత్ కుమార్ నాయక్, బుక్యా మౌనిక, మలోత్ విజయ విటల్,భంగినాయక్, భూక్యా శివలక్ష్మీ, అరుణ్ నాయక్ లు ప్రమాణ స్వీకారం చేశారు.తమ బంజారా ఆచార్యులు బామన్ శివరామ్ జాదవ్ గోర్ శిక్వాడి పూజాపాట్ తో తెలంగాణ రాష్ట్రంలోనే మొట్ట మొదటిసారిగా ఇక్కడా నిర్వహించడం విశేషము ఈ సందర్భంగా రాంజీ నాయక్ చౌహాన్



మాట్లాడుతూ తండాను ప్రత్యేక ఆదర్శ గ్రామంగా చేస్తానని గ్రామస్తులందరూ సహచర మిత్రులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు మహిళలు పాల్గొన్నారు.

# వర్టూరు గ్రామ సర్పంచ్ గా గట్టికొప్పుల సరిత మచ్చేందర్ ప్రమాణ స్వీకారం





**- ఉప సర్పంచ్ వార్డు సభ్యుల సమన్వయంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా..**

**- పండుగ వాతావరణంలో సర్పంచ్,ఉప సర్పంచ్ ప్రమాణ స్వీకారోత్సవం**



మోటకొండూరు:డిసెంబర్ 22(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల పరిధిలోని సోమవారం వర్టూరు గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం ఈ కార్యక్రమాన్ని స్పెషల్ ఆఫీసర్ మరియు గ్రామ పంచాయతీ సెక్రెటరీ రాజు సమక్షంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో పండగ వాతావరణంగా ప్రమాణ స్వీకారం నిర్వహించారు.ఈ సందర్భంగా వర్టూరు గ్రామ సర్పంచ్ గట్టికొప్పుల సరిత మచ్చేందర్ మాట్లాడుతూ... గ్రామ సర్పంచిగా నాపైన నమ్మకం పెట్టి గెలిపించిన గ్రామ పెద్దలకు యువతకు అక్కాచెల్లెళ్లకు గ్రామంలో ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ కమిటీ సభ్యులు ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యుల సలహాల సూచనలను ప్రకారం గ్రామంలో ప్రణాళిక వసతుల కల్పనకు కృషిచేసి మండలంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు. అనంతరం నూతన ఉప సర్పంచ్ మోర శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ప్రభుత్వం సహకారంతో అందించే సంక్షేమ పథకాలు గ్రామములో ప్రతి ఒక్కరికి అందే విధంగా పనిచేస్తానని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సహాయ సహకారాలతో ప్రత్యేక నిధులు తీసుకువచ్చి మన గ్రామాన్ని సిసి రోడ్లు డ్రైనేజీలు,త్రాగునీటి సమస్యలు,విద్యా ఆరోగ్య,పరిశుభ్రత పర్యావరణ వంటి కార్యక్రమాలను చేపట్టి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాధికారులు గ్రామ పంచాయతీ సెక్రెటరీ రాజు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,నూతన ఉప సర్పంచ్ మోర శ్రీనివాస్ రెడ్డి,నోముల మహేందర్,గట్టికొప్పుల యాదలక్ష్మి మచ్చయ్య,గువ్వ మౌనిక మురళి,పల్లె వెంకటేశ్వర్లు,గువ్వ కలమ్మ వెంకన్న, గట్టికొప్పుల మేఘన మహేందర్,కడకంచి కుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమ్మని సుబ్రహ్మణ్యం,కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు యంపల్ల బుచ్చిరెడ్డి,ఆలేరు నియోజకవర్గం సేవాదాల్ పార్టీ అధ్యక్షులు పల్లె శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగాపురం మల్లేష్,గ్రామ శాఖ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గట్టికొప్పుల ప్రశాంత్,కురుమ సంఘం పెద్దలు నారీ మల్లయ్య,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గువ్వ పరుశరాములు,ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు గిరిబోయిన మచ్చయ్య,గుమ్మడి జైపాల్ రెడ్డి,బోట్ల తిరుమల,ఆడపు లక్ష్మణ్, పల్లె మహేందర్,కట్టెల నరేష్,గువ్వ నరేష్ ముదిరాజ్,గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ జగన్ జన్మదిన వేడుకల్లో సేవా సందడి

**- మాజీ ఎమ్మెల్యే సతీమణి సత్తి ఆదిలక్ష్మి హాజరు**

బిక్కవోలు డిసెంబర్ 22(నిజం చెపుతాం న్యూస్)తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి, ప్రజానాయకుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.గ్రామ వైఎస్సార్సీపీ అధ్యక్షులు కొవ్వూరి వెంకటరామారెడ్డి (కోటారాము) నివాసం వద్ద జరిగిన ఈ వేడుకలకు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, అభిమానులు తరలివచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు సత్తి సూర్యనారాయణరెడ్డి సతీమణి సత్తి ఆదిలక్ష్మి హాజరై వేడుకలకు శోభ చేకూర్చారు.ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించిన మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి బాటలోనే, పేదల కోసం నిరంతరం ఆలోచించే నాయకుడు జగన్‌మోహన్ రెడ్డి జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం విశేషం.ఈ సందర్భంగా స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి అభిమానిగా పేరుగాంచిన పేరూరి మణికంఠ ఆర్థిక సహకారంతో సుమారు 100 మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.అనంతరం జగన్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి బాణసంచా కాల్చారు. కార్యక్రమానికి విచ్చేసిన కార్యకర్తలు, నాయకులు, పేదలకు అల్పాహారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామ వైఎస్సార్సీపీ అధ్యక్షులు రాము మాట్లాడుతూ,వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చెప్పినట్లుగా పార్టీ అంటే కేవలం అధికారం కాదు..కార్యకర్తే అసలైన బలం.గ్రామంలో ఏ కార్యకర్తకైనా కష్టం వస్తే



సమయం,అర్ధరాత్రి అనే తేడా లేకుండా మా ఇంటి తలుపు తట్టినా మేమంతా అండగా నిలబడతాంకార్యకర్తల కోసం పోరాడటమే మా నాయకుడు జగన్‌మోహన్ రెడ్డి మాకు నేర్పిన రాజకీయ పాఠం అని స్పష్టం చేశారు. గ్రామ కమిటీ మొత్తం ఎప్పటికీ కార్యకర్తలకు అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ పోతుల ప్రసాద్ రెడ్డి (బుజ్జి),రాష్ట్ర బూత్ కమిటీ కన్వీనర్ బొడ్డు ముత్యాలరావు,మాజీ ఎంపీపీ బుద్దాల కన్నారావు,గ్రామ శాఖ అధ్యక్షులు కొవ్వూరు సుజాత వెంకటరామారెడ్డి,గ్రామ వ్యవస్థాపక అధ్యక్షులు,ఎంపిటిసి మేడపాటి ఆనంద్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నియోజకవర్గ అధికార ప్రతినిధి గుబ్బల లాజర్ బాబు,మాజీ సర్పంచ్ కర్రి సత్యనారాయణరెడ్డి,సీనియర్ నాయకులు మండ వీరరాఘవరెడ్డి, నల్లమిల్లి వెంకట కృష్ణారెడ్డి,బీసీ నాయకులు ఎల్ల బుచ్చిలింగం,పాస్టర్ ఆశీర్వాదం,జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి అందుకూరి లిడియా గ్రేస్, వల్లి రాజ్ కుమార్ పలువురు నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# మోడరన్ విద్యాసంస్థలలో ఘనంగా రామానుజన్ జయంతి కార్యక్రమం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. డిసెంబర్ 22..నిజం చెపుతాం న్యూస్... రామచంద్రపురం పట్టణం మోడరన్ విద్యాసంస్థలలో సోమవారం గణిత మేధావి రామానుజన్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోడరన్ అధినేత లయన్ డాక్టర్ జి.వి.రావు శ్రీనివాసా రామానుజన్ చిత్రపటానికి పూలదండ వేసి అంజలి ఘటించారు.రామానుజన్ 20 వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గణిత మేధావి అని కొనియాడారు. ఈయనకు శుద్ధ గణితంలో శాస్త్రీయమైన శిక్షణ లేకపోయినా గణిత విశ్లేషణ,సంఖ్య శాస్త్రం, అనంత శ్రేణులు, అవిరామ భిన్నాలు వంటి గణిత విభాగాల్లో విశేషమైన కృషి చేసారని తెలిపారు.హైస్కూల్ అకాడమిక్ డైరెక్టర్ ఆర్. ఉమాదేవి మాట్లాడుతూ 1729 ని రామానుజన్ సంఖ్యగా వ్యవహారిస్తారని, రెండు వేర్వేరు ఘనాల మొత్తంగా రెండు వేర్వేరు మార్గాల్లో వ్యక్తీకరించగల అతి చిన్న సంఖ్య 1729 అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మోడరన్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు



# రూ. కోటి 54 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి సుభాష్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం), చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... డిసెంబర్ 22.నిజం చెపుతాం న్యూస్... రాష్ట్రంలోని ప్రజలకు మెరుగైన ప్రాథమిక వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేయనున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ భవన నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురం మండలం అన్నయ్య పేటలో, కె గంగవరం మండలంలోని గంగవరం, ఎర్ర పోతవరం గ్రామాలలో నిర్మించనున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ల నిర్మాణానికి మంత్రి సుభాష్ సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ల ద్వారా గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు, ఉచిత పరీక్షలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. ఒక్కో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ల నిర్మాణానికి రూ. 36 లక్షలు చొప్పున ప్రభుత్వ నిధులు కేటాయించిందన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్లతో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు మరింత మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం నిధులు నూతన ఆరోగ్య కేంద్రాలు నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. రైతు సేవా కేంద్రం, సీసీ రోడ్డు ప్రారంభించిన మంత్రి సుభాష్.. కె గంగవరం మండలం కూళ్ల గ్రామంలో నూతనంగా రూ. 28.80 లక్షలతో నిర్మించిన రైతు సేవా కేంద్రాన్ని , రూ. 18. లక్షలతో నిర్మించిన సీసీ రోడ్ను మంత్రి సుభాష్ ప్రారంభించారు. సోమవారం



ఒక్కరోజే రామచంద్రపురం నియోజవర్గంలో మొత్తం ఒక కోటి 54 లక్షల విలువైన పనులకు మంత్రి సుభాష్ శ్రీకారం చుట్టారు. దీంతో కే గంగవరం మండలం ప్రజలు, కూటమి పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, మండల ప్రజా పరిషత్ అధికారి శ్రీనివాస్, ఎంపీపీ పంపన నాగమణి, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, పంచాయతీ రాజ్ కే శ్రీనివాసరావు,ఏ ఈ యేసు రత్నం, వ్యవసాయ శాఖ అధికారులు మణిదీప్ కుందూరు పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ ప్రతాప్, వైద్య శాఖ అధికారులు, రైతు అధ్యక్షుడు శివప్రసాద్ , సిర్రా రాజకుమార్, నామాని సత్యనారాయణ, సర్పంచ్ పిల్లి రాంబాబు, రవ్వా భూషణం, సాపిరెడ్డి దొరబాబు, బొండా వెంకన్న, శివ, దున్న అన్నవరం, నాగేశ్వరరావు, కూటమి పార్టీ నాయకులు,గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా నిన్ను మరొకసారి చంపేశారు మమ్మల్ని క్షమించు

**- మోదీ గద్దె దిగే వరకు మా పోరాటం ఆగదు**

**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు**

**- వికసిత్ భారత్ జి రామ్ జి బిల్లును రద్దు చేయాలని సీపీఐ బీకేఎంయూ అర్ధనగ్న ప్రదర్శన**

**- కాకినాడ లో మోకాళ్లుతో గాంధీ బొమ్మ వద్ద నిరసన**




కాకినాడ, డిసెంబర్ 22 (నిజం ప్రతినిధి)భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని పేరు మార్చడంపై నిరసిస్తూ సోమవారం సాయంత్రం స్థానిక గాంధీ బొమ్మ వద్ద మోకాళ్ళతో నిరసన చేపట్టారు అంతక ముందు రామారావు పేట సెంటర్ నుండి పార్క్ వరకు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు ఉప్పు సత్యాగ్రహ నేత, కుల మతాలకతీతంగా తన ఊపిరి వరకు ప్రజల కోసమే పనిచేసిన మహానుభావుడు అడుగుజాడల్లో నడవవలసిన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఆయన ఆనవాల్లు లేకుండా చేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి, నిధులు ఎగ్గొడ్డానికే కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నింది. అందులో భాగంగానే ఆ మహాత్ముని పేరు తొలగించి తొలగించి వికజిత్ భారత్ జి రామ్ జి కేంద్ర ప్రభుత్వం చట్టం చేస్తుందని, ఆ మహాత్మా గాంధీ ఏం తప్పు చేశాడని పేరు మారుస్తున్నారని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రజలంతా చేయడానికి పని లేక, తినడానికి తిండి లేక సొంత ఊర్లు ఖాళీ చేసి వలసలు వెళ్లే పరిస్థితి దాపరించిందని, అటువంటి పరిస్థితుల్లో ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రాంత కూలీలకు ఉపాధి దొరుకుతుంది అని సంతృప్తిపడేలోపే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానే కూలీలకు పనులు లేకుండా పస్తులు ఉండే పరిస్థితికి కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తుందని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్ది రెడ్ల సత్యనారాయణ, బొబ్బిలి శ్రీనివాసరావు, సాకా రామకృష్ణ, సభ్యులు కె.వి రామయ్య, ఆనంద్ రావు, మధు, బొబ్బిలి ఈశ్వరరావు, బంగారు రాజేష్, మీసాల చక్రవర్తి, నిమ్మకాయలేశ్వరరావు, బంగారు హరికృష్ణ, కుమారి, నాగమణి కొండ తదితరులు మహిళలు పాల్గొన్నారు.

# గ్రామమంతా గోవింద నామమయం

**- శ్రీకృష్ణార్జున గీతోపదేశ శిల్పావిష్కరణతో తూర్పు తిరుమలలో బ్రహ్మోత్సవాల మహోత్సవం**

**- భక్త సందోహంతో కిక్కిరిసిన ఆలయం**

బిక్కవోలు డిసెంబర్ 22(నిజం చెపుతాం న్యూస్ ప్రతినిధి రత్నారెడ్డి)తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలబద్రపురం గ్రామంలో తూర్పు తిరుమలగా ప్రసిద్ధి చెందిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవోపేతంగా, భక్తిశ్రద్ధల నడుమ కనుల వైకుంఠంగా కొనసాగుతున్నాయి. గ్రామమంతా గోవింద నామస్మరణతో మార్మోగుతూ,ఆలయం భక్త సందోహంతో కిక్కిరిసింది.ఒక సేవ ముగిసేలోపే మరో సేవ ప్రారంభమయ్యేలా ఆలయంలో నిర్వహిస్తున్న ప్రత్యేక పూజలు భక్తులను పరవశింపజేస్తున్నాయి. శుక్రవారం పూర్ణకుంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించగా, అనంతరం కల్పవృక్ష వాహనంపై శ్రీకృష్ణ అవతారంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు.వేలాదిగా తరలివచ్చిన భక్తులు,నిండిన భక్త హృదయాలుశనివారం వసంతోత్సవం సందర్భంగా హంస వాహనంపై శ్రీ సరస్వతి దేవి అవతారంలో స్వామివారు ర్శనమిచ్చారు.శనివారం కావడంతో వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనానికి తరలివచ్చారు.10 వేల మందికి పైగా భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు.సాయంత్రం స్వామివారు మాడవీధుల్లో విహరిస్తున్న సమయంలో నాలుగు వీధులూ భక్తులతో నిండిపోయి, ఈ బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఆదివారం సాయంత్రం నిర్వహించిన బ్రమరోత్సవ సేవ భక్తులను మంత్రముగ్ధులను చేయగా, అనంతరం గజవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సేవను తిలకించిన భక్తులు ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు.సోమవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో శ్రీకృష్ణార్జున గీతోపదేశాన్ని ప్రతిబింబించే శిల్పావిష్కరణ వేడుకను ఘనంగా నిర్వహించారు. భగవద్గీత ఉపదేశాన్ని సాక్షాత్కరింపజేసే విధంగా ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ,అర్జున విగ్రహాలతో కూడిన గీతోపదేశ రథాన్ని భక్తుల మధ్య ఘనంగా ప్రారంభించారు. ఈ శిల్పావిష్కరణ బ్రహ్మోత్సవాలకు మరింత ఆధ్యాత్మిక శోభను చేకూర్చి భక్తుల్లో విశేష ఉత్సాహాన్ని నింపింది.సాయంత్రం సింహవాహనంపై స్వామివారు దర్శనమిచ్చి భక్తుల హృదయాలను దోచుకున్నారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజూ సాయంత్రం ఆలయ ప్రాంగణంలోభక్తబంధాలచే కోలాట ప్రదర్శనలుచిన్నారుల భరతనాట్య నృత్యాలుగోవింద నామస్మరణ, భజనలుఆర్ఎస్ఎస్ నిత్యశాఖ విధానం (దండ విన్యాసాలు),విష్ణు సహస్రనామ ఆలాపనవంటి కార్యక్రమాలు నిర్వహించబడుతూ భక్తులకు కన్నుల పండుగగా మారుతున్నాయి.బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతుండటంతో రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని శ్రీవారి సేవలో పాల్గొంటున్నారు.వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు చేసిన ఏర్పాట్లకు భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేస్తున్నారు.



# ఆప్కాస్ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ వర్తింపచేయాలి







**- విస్తరణ ప్రాంతాలు పెరుగుతున్న జనాభా అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికులను పెంచాలి**

కాకినాడ,డిసెంబర్22 (నిజం ప్రతినిధి):ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం కాకినాడ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం ఉదయం కాకినాడలో స్థానిక కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నిరసన ధర్నా జరిగింది. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న ఆప్కాస్ పారిశుధ్య కార్మికుల రిటైర్మెంట్ వయస్సు 60 సంవత్సరాల నుండి 62 సంవత్సరాలకు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తింప చేయాలని, పెన్షన్ సౌకర్యం అమలు చేయాలని, రిటైర్మెంట్ అయినా, మృతి చెందిన వారి కుటుంబుకులకే వారసత్వపు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రసాద్ డిమాండ్ చేశారు. ఆప్కాస్ కార్మికులు సుదీర్ఘంగా 60 సంవత్సరాలు పాటు పని చేసిన వారి సర్వీస్ ను ఉపయోగించుకుని వట్టి చేతులతో ఇంటికి పంపుతున్నారని, కనీసం వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తింప చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మృతిచెందిన, రిటైర్మెంట్ అయినా వారి స్థానంలో పారిశుధ్య కార్మికులను నియమించక లేకపోవడం వల్ల ఆ పని ప్రభావం ఉన్న కార్మికులపై పడుతుందని, ఉన్న కార్మికులచే వెట్టిచాకిరిచేయిస్తూ అదనపు పని భారం మోపుతూ పని పూర్తి చేయకపోతే వేధింపులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. అనంతరం మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ గారికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఈశ్వరరావు, బంగారు రాజేష్, శ్రీనివాస్, నిమ్మకాయల ఈశ్వరరావు, బంగారు హరికృష్ణ, కౌలు శ్రీను, ముద్దాడ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడలో సినీనటి నిధి అగర్వాల్ సందడి






కాకినాడ, డిసెంబర్ 22 (నిజం ప్రతినిధి): కాకినాడలో సినీనటి నిధి అగర్వాల్ సందడి చేశారు. కాకినాడ మెయిన్ రోడ్లో నూతనంగా ఏర్పాటుచేసిన ఆర్ఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్ షో రూంను నిధి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిధి రాక కోసం పలువురు ఎదురుచూశారు షాపింగ్ మాల్లో ఉన్న మూడు అంతస్తులను సందర్శించి అక్కడ ఉన్న వివిధ రకాల చీరలు దుస్తులను పరిశీలించారు. అనంతరం బయట ఏర్పాటు వేదికపై తెలుగులో ముద్దు ముద్దు పదాలతో ప్రసంగించారు. తాను ప్రభాస్ సరసన రాజా సాబ్ సినిమాలో నటిస్తున్నానని చెప్పారు. అలాగే కాకినాడకు రావడం తన అదృష్టం ఎక్కడ ప్రజలు ఎంతో ఆనంద ఉషారుగా ఉంటారన్నారు. అనంతరం నిధి సభ పైన నృత్యాలు చేసి ప్రేక్షకులను అలరించారు. అశేష ప్రేక్షకులు రావడంతో ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టారు.

# ప్రజల మేలు ప్రభుత్వానికి పట్టదా..!

**- అన్నవరం పుణ్యక్షేత్రంలో దందా ప్రభుత్వంకు తెలియదా...?**




నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో):పుణ్యక్షేత్రం అయిన అన్నవరం దేవస్థానం విషయంలో అక్కడ ఈఓ ఆగడాలు ఆగవా....?ప్రజల మేలు ప్రభుత్వం కు అక్కరలేదా అంటూ అన్నవరం దేవస్థానానికి వెళ్లన భక్తులు పేర్కొంటున్నారు. దేవాలయంలో అపరి శుభ్రత నెలకొన్న పట్టించుకొనే నాధుడు కరువయ్యారణి భక్తులు పేర్కొన్నారు. ఆలయం విషయంలో అందరూ వ్యాపారస్థులు ప్రస్తుత ఈఓ అండ దండలతో కొందరు విలేకరులతో కూడి అన్నవరం దేవాలయం భ్రష్టు ప్రస్టిస్తున్నారని సమాచారం. ఈఓ ఆధ్వర్యంలో అన్నవరం విషయంలో జరుగుతున్న పలు విషయాలలో ప్రభుత్వం ద్రుష్టి, సారించి దేవస్థానంలోకి వచ్చే భక్తుల శ్రేయస్సుకు సహకరించాలని వారు కోరుతున్నారు. ఈ విషయంపై దేవదాయ శాఖ త్వరిత గతిన మేల్కొని, సంభందించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని అన్నవరం ఆలయ దర్శనం చేసుకొనే భక్తులు కోరుతున్నారు.

# అనపరి-బిక్కవోలు కెనాల్ రోడ్డు అభివృద్ధి పనులకు భూమిపూజ

**- రూ.7.10 కోట్లతో మరమ్మత్తులు**
**- సంక్రాంతి నాటికి ప్రయాణికుల కష్టాలు తీరుతాయి : ఎమ్మెల్యే నల్లమిల్లి**



బిక్కవోలు డిసెంబర్ 22(నిజం చెపుతాం న్యూస్)అనపర్తి నుండి బిక్కవోలు వరకు పూర్తిగా ఛిద్రమైపోయిన కెనాల్ రోడ్డును రూ.7.10 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేయనున్న పనులకు అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సోమవారం భూమిపూజ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాజమండ్రి%–%కాకినాడ కెనాల్ రోడ్‌లో భాగంగా అనపర్తి నియోజకవర్గ పరిధిలో బిక్కవోలు నుంచి అనపర్తి వరకు రహదారి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.4.50 కోట్ల గ్రాంట్‌తో పాటు మరో రూ.2.60 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. మొత్తం రూ.7.10 కోట్లతో ఈ రహదారి మరమ్మత్తులు చేపడుతున్నట్లు వివరించారు.గత 15 సంవత్సరాలుగా ఈ కెనాల్ రోడ్డుపై ప్రయాణం ప్రజలకు దుర్భరంగా మారిందని, 2014%–%19 మధ్యకాలంలో ట్రాన్స్ట్రాయ్ కంపెనీ నిర్లక్ష్యం కారణంగా అప్పట్లో వచ్చిన నిధులు వినియోగం కాకుండా పోయాయని ఆరోపించారు. అనంతరం వచ్చిన వైయస్సార్సీపీ ప్రభుత్వం కూడా ఈ రహదారి పట్ల పూర్తిగా నిర్లక్ష్యం వహించడంతో కనీస మరమ్మత్తులకు కూడా నోచుకోని పరిస్థితి ఏర్పడిందన్నారు.ఇటీవల తాత్కాలికంగా చేసిన మరమ్మత్తులు కూడా క్రస్ట్ పూర్తిగా దెబ్బతినడంతో మళ్లీ యథాతథ స్థితికి చేరిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి, ఆర్అండ్‌బీ శాఖకు విజ్ఞప్తి చేయగా రహదారి దుస్థితిని గుర్తించి రూ.7 కోట్లకు పైగా నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఈ పనులు పూర్తయితే అనపర్తి, మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాల ప్రజలకు రాజమండ్రి, కాకినాడ ప్రయాణాలు సులభమవుతాయని అన్నారు.భవిష్యత్తులో పీపీపీ మోడల్‌లో ఈ రహదారిని శాశ్వతంగా అభివృద్ధి చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు, ఇందుకు సుమారు రూ.650 కోట్లు అవసరమని గుర్తించామని తెలిపారు. ఆ ప్రతిపాదనలు కార్యరూపం దాల్చే వరకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు తక్షణమే ఈ మరమ్మత్తులు చేపట్టినట్లు చెప్పారు. సంక్రాంతి నాటికి పనులు పూర్తి చేసి ప్రయాణికుల కష్టాలు తీరుస్తామని హామీ ఇచ్చారు.కెనాల్ రోడ్డు బ్లాక్ లిస్టులో ఉందని గతంలో విమర్శలు చేసిన మాజీ ఎమ్మెల్యేలు ఇప్పుడు నిధులు ఎలా మంజూరయ్యాయో ప్రజలకు సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే నల్లమిల్లి డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం మౌలిక వసతుల అభివృద్ధికి కట్టుబడి ఉందని, అస్తవ్యస్తంగా మారిన రహదారులను పునరుద్ధరించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం, అనపర్తి మండలం, అనపర్తి టౌన్‌కు చెందిన కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# లిటిల్ స్టార్స్ ..ట్రస్ట్ ఆధ్వర్యంలో వృధ్ధులకు రగ్గులు పంపిణీ




పిఠాపురం(నిజం న్యూస్) డిసెంబర్ 22 పిఠాపురం స్థానిక ఇంధీరనగరంలో లిటిల్ స్టార్స్ రూరల్ డవలెప్ మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృధ్ధులకు రగ్గులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ట్రస్ట్ ఛైర్మన్ టి.కామేశ్వరరావు ( కరుణ్ రాజు ) మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ చలికాలంలో వృధ్ధులకు ,పేదలకు రగ్గులు పంపిణీ చేస్తున్నమని ఈ సంవత్సరం చలి చాలా ఎక్కువగా వున్నందున ఇంధీరనగరంలో వున్న వృధ్ధులకు రగ్గులు పంపిణీ చేశామని, ఈ రగ్గులు భీమ్ నగరంలో నివాసం ఉంటున్న రాజు ఫ్యామిలీ స్పాన్సర్ చేశారని,ఇంకా అనేక ప్రాంతాల్లో ఉన్న వృధ్ధులకు, పేదలకు రగ్గులు పంపిణీ చేయాలని ఎవరైనా దాతలు ముందుకు వచ్చి సహాకరించిగలరని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో పాస్టర్. సి.హెచ్. ప్రసాద్ సామ్యేల్ ,లిటిల్ స్టార్స్ రూరల్ డవలెప్ మెంట్ ట్రస్ట్ ట్రెజరర్ టి.షాలేమ్ రాజు ,ట్రస్ట్ డైరెక్టర్. టి.బ్యూలా గ్రేస్ ,సి.హెచ్ అన్నమణి ,సి.హెచ్.గ్రేస్ తదితరులు పాల్గొన్నారు.

# అంబర్‌పేట్‌లో నాలా ఆకస్మిక పరిశీలన చేసిన ఎమ్మెల్యే కాలేర్ వెంకటేష్



అంబర్పేట్ : డిసెంబర్22( నిజం చెబుతాం )అంబర్‌పేట్ డివిజన్ పరిధిలోని పటేల్ నగర్ చౌరస్తా నుంచి బాపూ నగర్ వరకు ఉన్న నాలా పరివాహక ప్రాంతాన్ని అంబర్‌పేట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కాలేరు వెంకటేష్ ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా అంబర్‌పేట్ కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ , సంబంధిత అధికారులు ఎమ్మెల్యే గారితో కలిసి నాలా ప్రాంతాన్ని సందర్శించారు. పటేల్ నగర్ చౌరస్తా నుంచి బాపూ నగర్ మధ్యలో న్యూ పటేల్ నగర్ సీ బ్లాక్ వైపు వెళ్లే నాలా వెడల్పును పెంచాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే హౌసింగ్ కార్పొరేషన్ పీడీ అశోక్ చక్రవర్తి కి సూచించారు.నాలా అభివృద్ధి పనులు వేగవంతంగా చేపట్టి స్థానిక ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఏఈ హైమద్, ఏఈ మనిషా, సర్వేయర్ కిరణ్, బీఆర్ఎస్ పార్టీ అంబర్‌పేట్ డివిజన్ అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఆకుల మల్లేష్, ధరమ్, శ్రీకాంత్, రాజ్ కుమార్, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న లెప్రసీ డబ్బులను వెంటనే చెల్లించాలి : సిఐటియు

**- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి శివరాములు**




వంగూర్ డిసెంబర్22(నిజంచెబుతాం)నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లకు గత మూడు సంవత్సరాల నుంచి చెల్లించవలసిన పెండింగ్లో ఉన్న డబ్బులను వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి శివరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన సోమవారం ఆశా వర్కర్లతో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శాంతాబాయికి వినతి పత్రాన్ని అందజేశారు అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లకు చెల్లించవలసిన డబ్బులు ఇవ్వకపోవడం వలన సర్వేలో పాల్గొనడం లేదని అన్నారు. ప్రతి సంవత్సరం సర్వే చేసినప్పుడల్లా చెల్లిస్తామని చెప్పి సర్వే పనులు చేయించుకొని చేతులు దులుపుకుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను నేటికీ నెరవేర్చలేదని అన్నారు. ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 23న మండల ఆరోగ్య కేంద్రం ముందు ఈనెల 27న జిల్లా కేంద్రంలో ధర్నాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కనీస వేతనం 18000 ఇవ్వాలని ఉద్యోగ భద్రత పిఎఫ్ ఈఎస్ఐ తదితర సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆశ వర్కర్ల సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు వినతిపత్రం అందజేసిన వారిలో తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు సుమతమ్మ జ్యోతి పద్మ అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్. జాతీయ గణితశాస్త్ర దినోత్సవము





శేరిలింగంపల్లి, డిసెంబర్ 22 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – ఈరోజు కొండాపూర్ డివిజన్ పరిధిలో గల మాదాపూర్ జిల్లా పరిషత్తు హైస్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులకు గణితశాస్త్ర దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గణితశాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజం చిత్ర పదానికి పుష్పాంజలితో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసవలింగం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం గణితశాస్త్ర ఆచా" విద్యార్థులు చెడు అలవాట్లకు (ధూమపానం, మద్యపానము, మాదకద్రవ్యాల వినియోగం, సోషల్ మీడియా) దూరంగా ఉంటూ విలువలతో కూడిన గుణాత్మక విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలి " అని కోరారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ సహాయ ప్రధానోపాధ్యాయులు, గణిత శాస్త్ర అధ్యాపకులు నరేందర్ రెడ్డి, మనోహర్, ప్రశాంత్, మంగ మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.ర్యులు చిరంజీవి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ " ప్రాచీన కాలం నుండి ప్రపంచంలో గణితశాస్త్ర మూలరూపాలు ఉన్న దేశాలు భారతదేశం, ఈజిప్ట, బాబిలోనియా" అని అన్నారు. " భారతీయులు సున్నాకు, దశాంశ పద్ధతిని ప్రపంచం గణితానికి అందించి గణిత విజ్ఞాన శాస్త్రాభివృద్ధి వేగం పుంజుకోవడానికి కారకులైనారు." అని అన్నారు. " మన ప్రాచీన గణిత శాస్త్రవేత్తలైన ఆర్యభట్ట, వరాహమిహిరుడు, బ్రహ్మగుప్తుడు, మహావీరాచార్య, శ్రీధర, పావులూరి మల్లన్న, భాస్కరాచార్యులు మరియు ఆధునిక గణితశాస్త్రవేత్తలైన శ్రీనివాస రామానుజం, మహాలనోబిస్, నర్సింగరావు, ఆర్.సి. బోస్ గణితశాస్త్రనికి విశేషమైన సేవలు అందించారు. ఆధునిక గణితశాస్త్రవేత్తలలో శ్రీనివాస రామానుజం ప్రముఖులు.

# బట్టల షాప్ ను ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.







శేరిలింగంపల్లి, డిసెంబర్ 22 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – %ఎ%శేరిలింగంపల్లి డివిజన్ లోగల రాజీవ్ గృహకల్పలో నూతనంగా ఏర్పాటు చేసిన బట్టల షాప్ ను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బట్టల షాపును ప్రారంభించుకోవడం సంతోషదాయకంగా ఉందని తెలిపారు. ఈ షాప్ తో మొదలుకొని అంచలంచెలుగా మూడు పువ్వులు ఆరు కాయలుగా మీ వ్యాపారం సాగాలని కోరుతూ.. మరెన్నో షాప్ లను ప్రారంభించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు గడ్డం వెంకటేష్ కవిత దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, చంద్రకళ, జయ, భాగ్యలక్ష్మి, కుమారి, కళ్యాణి, సుధారాణి, రోజా, హరి, మల్లేష్, శ్రీనివాస్, రమణ, కుమార్, నీలకంఠ రెడ్డి, రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

మాడ్గుల డిసెంబర్ 22 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రానికి చెందిన ఎనుక రాములమ్మ అనారోగ్యంతో బాధపడుతూ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందారు.విషయం తెలుసుకున్న మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు,నూతనంగా ఎన్నికైన సర్పంచి ముదేంటి రజిత దేవి గౌడ్, ఉప సర్పంచ్ సూదిని శరత్ రెడ్డి ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం సర్పంచ్ వ్యక్తిగతంగా 3వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి సోమవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అన్నేపాక జంగయ్య, మాజీ సర్పంచ్, మాజీ మండల అధ్యక్షుడు కాట్ల యాదయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి పులికంటి లక్ష్మి లక్ష్మయ్య, చిక్కుడు జంగయ్య,బావండ్లపల్లి



నర్సింహ్మా, జడల పెద్దయ్య, రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# ప్రజావాణిలో అపూర్తి రోడ్డు సమస్యపై వినతి

**-కట్ల చంద్రశేఖర్ రెడ్డి..**




శేరిలింగంపల్లి, డిసెంబర్ 22 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న కట్ల చంద్రశేఖర్ రెడ్డి, జిహెచ్ఎంసి సర్కిల్%–%21 పరిధిలోని చందానగర్ డివిజన్ ఇందిరానగర్ బస్తి కమిటీ హాల్‌కు వెలే ప్రధాన రోడ్డు గత ఏడు నెలలకుపైగా పూర్తికాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఈ రోడ్డును తక్షణమే పూర్తి చేయాలని కోరుతూ, ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిహెచ్ఎంసి చందానగర్ సర్కిల్%–%21 డిప్యూటీ కమిషనర్ శశిరేఖ గారికి వినతి పత్రాన్ని అందజేశారు. అపూర్తిగా ఉన్న రోడ్డు కారణంగా స్థానికులు, వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారని ఆయన వివరించారు. ఈ సమస్యపై అధికారులు స్పందించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని స్థానికులతో పాటు కట్ల చంద్రశేఖర్ రెడ్డి.ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు..

# పద్మశాలిలకు 4 కార్పొరేషన్ లను తక్షణమే ఏర్పాటు చేయాలి

**- రైతు బంధు తరహాలో చేనేత బంధును అందించాలి**

**- తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం**

సోమాజిగూడ, డిసెంబర్ 22 (నిజం చెప్తాం): పద్మశాలిలకు 4 కార్పొరేషన్ లను తక్షణమే ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం డిమాండ్ చేసింది.ఈ మేరకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సంఘం అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్, కార్యదర్శి అప్పం శ్రీనివాసరావు మాట్లాడుతూ... పద్మశాలీలను ఆదుకునేందుకు రైతు బంధు తరహాలో చేనేత బంధును అందించాలన్నారు.అలాగే చేనేత రుణమాఫీ కోసం ప్రభుత్వం ప్రకటించిన 33 కోట్లు విడుదల చేయాలని చేనేత సహకార సంఘాల ఎన్నికలు జరపాలని కోరుతున్నామన్నారు. ఈ నాలుగు కార్పొరేషన్ లో పద్మశాలీలు




కాని వారిని చైర్మన్ లుగా నియమించరాదన్నారు. చేనేత పెన్షన్ అందరికీ అందిస్తు కనీసం 5వేలు ఉండేటట్లు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బింగి నవీన్ కూశాధికారి, వేముల బాలరాజ్, వరి సెల్ల మారుతి, వనమాల శంకర్, బొమ్మిడాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి జర్నలిస్టుల సొంతింటి కల సాకారం దిశగా అడుగులు






**- టీయూడబ్ల్యూజే నాయకులు.**

**-చందానగర్ లో ఘనంగా శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం.**

శేరిలింగంపల్లి, డిసెంబర్ 22 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – దశాబ్దాలుగా శేరిలింగంపల్లి జర్నలిస్టులు ఎదురుచూస్తున్న సొంతింటి కల సకారం దిశగా అడుగులు పడుతున్నాయని టియుడబ్ల్యూజే నాయకులు తెలిపారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని చందానగర్ పీజేఆర్ స్టేడియంలో సోమవారం శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విట్టల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర, ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సగరలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు, మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ అండదండలతో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సహకారంతో చందానగర్ లో శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం గత ప్రభుత్వం 1 ఎకరా స్థలాన్ని కేటాయించిందని అన్నారు. సదరు స్థలంలో జర్నలిస్టులకు సొంతింటి కలను సాకారం చేసేందుకు టియుడబ్ల్యూజే, ప్రెస్ క్లబ్ ల ఆధ్వర్యంలో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. శేరిలింగంపల్లిలో జర్నలిస్టుల సంఖ్య ఎక్కువగా ఉన్న కారణంగా ఈ స్థలం పక్కనే ఉన్న మరో ఎకరా స్థలం మంజూరు కోసం ప్రయత్నిస్తున్నామని, ఇప్పటికే ఈ విషయాన్ని ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. శేరిలింగంపల్లిలో పనిచేస్తున్న అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం జరిగే విధంగా టీయూడబ్ల్యూజే కృషి చేస్తుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ ను ప్రభుత్వం నుంచి మంజూరు చేయించిన ఘనత తమదని.. ఎక్కడా లేని విధంగా అక్రిడేషన్ కార్డులను పెంచి వర్కింగ్ జర్నలిస్టులకు గుర్తింపు కార్డులను అందజేశామని అన్నారు. కానీ ప్రస్తుతం రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడేషన్ కాలపరిమితి ముగిసి 20 నెలలు గడుస్తున్నా రెన్యువల్ చేయడం లేదని వాపోయారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం టియుడబ్ల్యూజే ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. శేరిలింగంపల్లిలో పనిచేస్తున్న జర్నలిస్టులందరినీ సమన్వయం చేసుకుంటూ ఇళ్ల నిర్మాణం కోసం ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# వేముల నర్వ గ్రామపంచాయతీ నూతన పాలకవర్గ కార్యక్రమం విజయవంతం

కేశంపేట డిసెంబర్ 22 (నిజం చెపుతాం)కేశంపేట మండల పరిధిలోని వేముల నర్వ గ్రామంలో నూతన సర్పంచిగా ఎన్నికైన కావలి సువర్ణ చిన్న నరసింహులు, డిప్యూటీ సర్పంచ్ కాత్రావత్ రమేష్ నాయక్ వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం అంగరంగ వైభవంగా జరిగింది,కేశంపేట మండలం హౌసింగ్ ఏఈ బి. కిషన్, గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రసన్న లక్ష్మి, నూతన కార్యవర్గ సభ్యులకు ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది,ఈ సందర్భంగా సర్పంచ్ కావలి చిన్న నరసింహులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికై ఎల్లవేళలా పనిచేస్తానని తెలిపారు, తదనంతరం సర్పంచ్ డిప్యూటీ సర్పంచ్ వార్డు సభ్యులను గ్రామ పెద్దలు యువజన సంఘాల నాయకులు శాలువా పూలమాలలతో స్వాగతం పలికారు,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంజుల మల్లేష్ యాదవ్, వార్డు సభ్యులు కటిక యాదయ్య, ఆంజనేయులు, తుక్కుగూడ ఆనంద రెడ్డి, గాండ్ల అశోక్, యాచవరం జగత్ రెడ్డి, చిర్ర శ్రీను, సి,నర్సింలు,ఎ శ్రీనివాస్,ఏ శివ, శ్రీ మల్లేష్, దయ్యాల నరసింహులు, జె,శివ,పి శ్రీశైలం, ఆవ యాదయ్య,పి శ్రీనయ్య,యువజన సంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు గ్రామస్తులు గ్రామ పెద్దలు.



# కొలువుదీరిన నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవం






మాడ్గుల, డిసెంబర్ 22(నిజం చెపుతాం): మండల పరిధిలోని 33 గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారులచే సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులను ప్రమాణ స్వీకారం సోమవారం చేయించారు.ఈ సందర్భంగా అందుగుల సర్పంచ్ పోతులపల్లి శ్రీను,ఉప సర్పంచ్ పి.వెంకటయ్య, అన్నెబోయనపల్లి సర్పంచ్ ఆమనగంటి భాస్కర్ రెడ్డి ఉప సర్పంచ్ కొప్పుల శ్రీశైలం. అంతంపేట సర్పంచ్ ఏటెల్లి వెంకటయ్య ఉప సర్పంచ్ పోలే హరికృష్ణ.అప్పారెడ్డిపల్లి సర్పంచ్ కాస సత్యనారాయణ ఉప సర్పంచ్ ఉడతల రజిత. ఆర్కపల్లి సర్పంచ్ కళ్ళు భాగ్యమ్మ ఉప సర్పంచ్ తోలు రవీందర్.అవురుపల్లి సర్పంచ్ కిన్నెర పోచయ్య ఉప సర్పంచ్ బండ చెన్నయ్య. పాత బ్రాహ్మణపల్లి సర్పంచ్ కోరు కోరు తిరుపతి ఉప సర్పంచ్ గోరేటి చెన్నమ్మ. చంద్రయన్ పల్లి సర్పంచ్ ఆమనగంటి రాధ ఉప సర్పంచ్ ఏ జ్యోతి.దొడ్లపహాడ్ సర్పంచ్ ముచ్చర్ల ఇదమయ్య ఉప సర్పంచ్ కారింగ జంగయ్య.ఫిరోజ్ నగర్ సర్పంచ్ కలకొండ జంగమ్మ ఉప సర్పంచ్ సత్తూరు వెంకటయ్య. గిరి కొత్తపల్లి సర్పంచ్ ఇట్టే భాగ్యమ్మ ఉప సర్పంచ్ ఎండి ఖాదర్. కలకొండ సర్పంచ్ నికరమోని లక్ష్మమ్మ ఉప సర్పంచ్ చింతపల్లి నాగమణి. కాశగూడెం సర్పంచ్ షేక్ చాంద్ పాష ఉప సర్పంచ్ ఎస్.కె పాష,కొత్త బ్రాహ్మణపల్లి సర్పంచ్ డి మల్రెడ్డి ఉప సర్పంచ్ బొమ్మ నవీన్.కొలుకులపల్లి సర్పంచ్ బట్టు అనురాధ ఉప సర్పంచ్ రెడ్డమోని అలివేలు.కుభ్యతండ సర్పంచ్ నేనావత్ దేవి ఉప సర్పంచ్ నేనావత్ బాషా నాయక్.మాడ్గుల సర్పంచ్ ముదేంటి రజిత ఉప సర్పంచ్ సూదిని శరత్ రెడ్డి.నాగిళ్ళ సర్పంచ్ పాలకూర్ల సంతోష ఉప సర్పంచ్ కాంచనపల్లి సత్తయ్య.నల్లచెరువు సర్పంచ్ కట్ట జయమ్మ ఉపసర్పంచ్ రాసిక లలిత.నల్ల వారిపల్లి సర్పంచ్ జంగయ్య గౌడ్ ఉప సర్పంచ్ మధుకర్. నర్సాయపల్లి సర్పంచ్ కొత్త జ్యోతి గౌడ్ ఉప సర్పంచ్ ఆర్ భాగ్యమ్మ. సంద్రలగడ్డ తండా సర్పంచ్ జైపాల్ నాయక్,సుద్ధపల్లి సర్పంచ్ గజ్జె స్వాతి ఉప సర్పంచ్ దేవరకొండ శ్రీను. గుడి తండా సర్పంచ్ వర్త్యావత్ మధు ఉప సర్పంచ్ దన్ సింగ్.పకీరాతండా సర్పంచ్ శారద సర్పంచ్ ఆర్ దన్సింగ్. జయరాం తండా సర్పంచ్ బాలు నాయక్,కాత్రోని తండా కే శాంతి కే స్వాతి,కొర్ర తండా జబ్బర్ లాల్ ఉప సర్పంచ్ బాలు నాయక్, పలుగు తండా సర్పంచ్ బాణావత్ పద్మ ఉప సర్పంచ్ ఎం జ్యోతి.జరుపుల తండా జర్పుల కమ్లి. రామ దుగ్యాల సర్పంచ్ వర్త్యావత్ తిరుపతి ఉపసర్పంచ్ సూదిని పురుషోత్తం రెడ్డి,ఇర్విన్ సర్పంచ్ బావండ్లపల్లి కోటయ్య ఉప సర్పంచ్ గాదేమోని దళపతి గౌడ్ లచ్చే పేరుతోపాటు వార్డు సభ్యులచే ప్రమాణ శ్రీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయన గ్రామాలలో ఆయా పార్టీలకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంధత్వ నివారణలో అప్పన్న హస్తం

**- అభ్యుదయ ఫౌండేషన్ వైస్ చైర్మన్ సూదిని మనోహర్ రెడ్డి...**

మాడ్గుల, డిసెంబర్ 22(నిజం చెపుతాం) :అందత్వ నివారణలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందత్వ నివారణతో పాటు వివిధ రకాల సేవలందించడం అభినందనీయమని భారత్ అభ్యుదయ ఫౌండేషన్ వైస్ చైర్మన్ సూదిని మనోహర్ రెడ్డి అన్నారు.మేరకు మండల కేంద్రంలోని వాసవి ఫంక్షన్ హాలులో ఆదివారం ప్రారంభమయిన సుంకిరెడ్డి ఉచిత వైద్య శిబిరం ఐక్యత పౌండేషన్ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి, అభ్యుదయ ఫౌండేషన్ వైస్ చైర్మన్ సుదిని మనోహర్ రెడ్డి,సర్పంచ్ సరిత దేవయ్య గౌడ్ లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరు పేద కుటుంబాల్లో వెలుగులు ప్రసాదిస్తున్న ఐక్యత ఫౌండేషన్ తన సేవా భావాన్ని చాటుకుందని, అంధత్వ నివారణకు చొరవ చూపి అపన్న హస్తం అందించి వారి కుటుంబంలో ఒకరయ్యారని అన్నారు.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఈఓ సుంకిరెడ్డి రాఘవవేంద్ర రెడ్డి ఈ ప్రాంత ప్రజలకు అత్యంత ఆత్మీయుడ య్యారాని అన్నారు.మారు మూల నిరుపేద వృద్ధులు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా తమ ముగిట్ల నే నెత్రాలయ చైన్నై వారితో కంటి పరీక్షలతో పాటు, ఉ



చిత కంటి అద్దాలు,శుక్లలా ఆపరేషన్లు చేయించి,ఎంతో మంది నిరుపేదలకు కంటి చూపును ప్రసాదిస్తున్నారని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఐక్యత ఫౌండేషన్ చే నిర్వహించే ఉచిత కంటి ఆపరేషన్లు రెండో రోజు పి సీసీ కార్యదర్శి సూదిని రామ్ రెడ్డి సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి సందర్శించి 227 మందికి కంటి అద్దాలు,19 ఉంది పేషంట్లకు కంటి శుక్లాల పరీక్షకు ఎంపిక చేసిన విషయం తెలుసుకొని సుంకి రెడ్డి సేవలు స్ఫూర్తిదాయకమని అన్నారు.విజయవంతంగా వారం రోజుల పాటు జరిగే శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఫౌండేషన్ ఇంచార్జ్ సూదిని జైపాల్ రెడ్డి తెలిపారు.

# పెరల్ ఇన్ఫినిటీ పాఠశాలలో గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు





హుజూర్ నగర్ ,డిసెంబర్ 22.(నిజం చెపుతాం) పట్టణంలోని పెరల్ ఇన్ఫినిటీ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ఎస్ఓ డీసీ ప్రకాష్, ప్రిన్సిపల్ మురుగన్ లు మాట్లాడుతూ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రంలో ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపి గణిత మేధావిగా పేరు తెచ్చుకున్నారని ఆయన జయంతిని జాతీయ గణిత దినోత్సవం గా జరుపుకుంటామని వారు తెలిపారు. విద్యార్థులు గణిత విభాగంలో నూతన పరిశోధన అంశాల పై ప్రాజెక్టులను రూపొందించి వాటిని వివరించా రు.ఈ కార్యక్రమంలో గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు హరీష్, కృష్ణకుమారి, ఆమని ,సంధ్య, శ్రావణి,వందన,ఝాన్సీ, సంధ్య,ఇతర ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు

# నూతన హాస్పటల్ భవన పనులను పరిశీలించిన కలెక్టర్

కోదాడ, డిసెంబర్ 22 ( నిజం చెపుతాం)నూతన హాస్పిటల్ భవన నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరిగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.కోదాడ పట్టణంలో 26 కోట్లతో నిర్మిస్తున్న 100 పడకల ఆసుపత్రిని సోమవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హాస్పిటల్ లో అందుతున్న దయాలసిస్ సేవల గురించి అడిగి తెలుసుకోగా ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే దయాలసిస్ సేవలు అందించటంలో ప్రథమ స్థానంలో ఉ ఉడటంతో సిబ్బందిని అభినందించారు.ప్రభుత్వ హాస్పిటల్లో



సాధారణ ప్రసూతి సేవలు పెంచే విధంగా వైద్యులు,సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ కె. సీతారామరావు, ఆర్డీవో సూర్యనారాయణ, డిఎంహెచ్ఓ వెంకటరమణ, హాస్పటల్ సూపర్డెంట్ దశరథ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి,తహసిల్దార్ వాజిద్ అలీ, గైనకాలజిస్ట్, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# గ్రామ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి

**- పాలకవర్గంతో కలిసి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా-పోతురాజు.**



కోదాడ, డిసెంబర్ 22 ( నిజం చెపుతాం)కోదాడ మండల పరిధిలోని అల్వాల్పురం గ్రామ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని నూతన గ్రామ సర్పంచ్ పోతురాజు సత్యనారాయణ పిలుపునిచ్చారు సోమవారం సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ నెంబర్ ల ప్రమాణ స్వీకార మహోత్సవం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో కనుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్ అధికారులు పాల్గొని పాలకవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన సర్పంచిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి పాలకవర్గంతో కలిసి ప్రజలతో చర్చించి కృషి చేస్తానని తెలిపారు తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తంకుమార్ రెడ్డి స్థానిక శాసన సభ్యురాలు నలమాధ పద్మావతి రెడ్డి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు తనపై నమ్మకంతో సర్పంచిగా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు వివిధ రాజకీయ పార్టీల నాయకులకు తెలిపారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ గెలుపుగా భావించి నన్ను గెలిపించారని వారికి రుణపడి ఉంటాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ పురం గ్రామ ఉపసర్పంచ్ మద్దెల చిన్న మరియమ్మ వార్డు సభ్యులు ములగిరి శేఖర్, నోసిన వీరస్వామి ,గోసు వసంత ,గోసు వాణి ,కంబాల స్రవంతి ,శనగల వసంత, ఊదర గోవర్ధన్, సిపిఐ నాయకులు కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వినూతన రీతిలో ప్రమాణ స్వీకారానికి వచ్చిన గణపారం గ్రామ సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య

**- మహనీయుల అడుగుజాడల్లో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా-**
**- గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుగా-**
**- గ్రామ సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య-**



కోదాడ, డిసెంబర్ 22( నిజం చెపుతాం) మహనీయుల ఆశయాలతో ముందుకు సాగుతూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని గ్రామ సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య అన్నారు. మండల పరిధిలోని గణపవరం గ్రామంలో ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని గ్రామ ప్రజలంతా పండగలా మేళ్ల తాళాలు, భాజాభజంత్రీలతో పూజారి ఆశీర్వవచనాలతో ఘనంగా ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ముందుగా బుద్ధుని జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసినారు. అనంతరం ఏర్పాటుచేసిన సన్మానోత్సవ సభలో సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య మాట్లాడుతూ గ్రామంలో విద్యావంతులు, మేధావులు, పెద్దలు, పాలకమండలి తో కలిసి గ్రామంలో సమస్యలను వెలికి తీసి ఆ సమస్యలను తీర్చే విధంగా కృషి చేస్తానని అన్నారు. నా మీద నమ్మకంతో నన్ను గెలిపించిన గ్రామ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి, గ్రామ పెద్దలు, మాజీ ప్రజా ప్రతినిధులు, పదవ తరగతి బ్యాచ్ ఫ్రెండ్స్ తదితరులు పాల్గొన్నారు.

# గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 138వ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవం...



నాగారం డిసెంబర్ 22.నిజం చెపుతాం సుప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 138వ జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం నాగారం మండల కేంద్రంలోని గణిత విభాగం ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత %ఎతీశీ% వాసం ప్రభాకర్ మాట్లాడుతూ మాట్లాడుతూ, నిత్య జీవితంలో గణితం ప్రాధాన్యత ఎంతో ఉంటుందని, అలాంటి గణిత శాస్త్ర రంగంలో ఎనలేని కృషి చేసిన శ్రీనివాస రామానుజన్ అతి చిన్న వయసులోనే ప్రపంచ గణిత మేధావిగా గుర్తింపు పొందారని అన్నారు. , పోటీ పరీక్షల్లో రాణించాలంటే గణితంలో మంచి ప్రాధాన్యత కలిగి ఉండాలని, ప్రతి విద్యార్థి గణితం పట్ల చక్కని అవగాహన కలిగి ఉన్నప్పుడే వారు విజేతలుగా రాణిస్తారని అన్నారు. గణితంలో రాణించిన వారు ఇతర శాస్త్రాలలో కూడా రాణించగలరని, ఆయా ఉద్యోగాలకు నిర్వహించే పోటీ పరీక్షల్లో గణితం ప్రాధాన్యత ఎంతో ఉంటుందని, కావున ప్రతి విద్యార్థి గణితం పట్ల మంచి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. శ్రీనివాస రామానుజన్ ప్రతిపాదించిన గణిత సిద్ధాంతాలను ఇప్పటికీ గణిత మేధావులు పరిష్కరించలేక పోతున్నారని, అటువంటి గొప్ప మేధావి మన భారతీయుడు కావడం మనందరికీ గర్వకారణమని అన్నారు. దశరథ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్ష నో నిర్వహించగా వర్ధమానుకోట ఉన్నత పాఠశాల విద్యార్థులు నికేష్ ,మని%శీ%ధర్ మొదటి రెండు బహుమతులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో
రాజేశ్వరి, ప్రధానోపాధ్యాయులు బూరహనుద్దిన్ , గణిత ఉపాధ్యాయుడు రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవం...

**- గ్రామ పాలనకు కొత్త ఊపిరి**
**- గ్రామీణ ప్రతినిధుల చేతుల్లో పాలన బాధ్యతలు**
**- ఫణిగిరి, నాగారం బంగ్లా, వర్ధమానుకోట గ్రామాలలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్**



నాగారం డిసెంబర్ 22.నిజం చెపుతాంగ్రామపంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఫణిగిరి, నాగారం బంగ్లా, వర్ధమానుకోట గ్రామాలలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. మండల, గ్రామ స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నూతన సర్పంచులు ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి, పారదర్శక పాలన అందిస్తామని, గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని ప్రమాణం చేశారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ చట్టబద్ధంగా విధులు నిర్వహించాలని సూచించారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రతి ఇంటికీ మేలు చేకూర్చాలని హితవు పలికారు. ప్రజలు మాట్లాడుతూ, నూతన సర్పంచుల నుంచి ఆశలు పెంచుకున్నామని, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా సహకరిస్తామని అన్నారు. ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం అభినందనల వెల్లువ మధ్య కార్యక్రమం పండుగా వేడుకగా ముగిసింది

# కొడిచర్ల గ్రామపంచాయతీలో పాలకవర్గం ప్రమాణస్వీకారం

డిసెంబర్ 22( నిజం చెబుతాం )నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలంలోని కొడిచర్ల గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం సోమవారం ఘనంగా ప్రమాణస్వీకారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌గా మొండి కవిత, ఉపసర్పంచ్‌గా కోటగిరి గంగారం తో పాటు 8మంది వార్డు సభ్యులు అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ పాలకవర్గం నిబద్ధతతో పనిచేస్తుందని తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో కొడిచర్ల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఆమె హామీ ఇచ్చారు.



# లోక్ ఆదాలత్ నందు 3884 కేసులు పరిష్కారం.




సూర్యాపేట డిసెంబర్ 22 (నిజం చెపుతా) జిల్లా ఎస్పీ నరసింహ. ఐ పీ ఎస్ సైబర్ నేరాలకు సంభందించి 33 కేసుల్లో 11.50 లక్షల నగదు బాధితుల ఖాతాలోఈరోజు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఆదివారం రోజున నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ నందు న్యాయశాఖతో సమన్వయంగా పని చేసి సూర్యాపేట జిల్లా పోలీస్ పెండింగ్ లో ఉన్న కేసుల్లో 3884 కేసులను పరిష్కరించడం జరిగిందని సైబర్ మోసాలకు సంబంధించి 33 కేసుల్లో 11 లక్షల 50 వేల రూపాయలను బాధితుల ఖాతాలో జమ చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో 446 క్రిమినల్ కేసులు, 1582 ఈ-పెట్టీ కేసులు, 1856 యం.వి యాక్ట్, డ్రంకన్ డ్రైవ్ కేసులు పరిష్కరించడం జరిగినది అన్నారు. పోలీస్ శాఖ కోర్టులతో సమన్వయంగా పటిష్టంగా పనిచేయడం వల్ల ఈ కేసులు పరిష్కరించడం సాధ్యమైందని తెలిపారు. దీనికోసం ప్రణాళికతో పనిచేసి పరిష్కరించదగిన కేసులను ముందుగానే గుర్తించాం అన్నారు. ఈ క్రమంలో బాగా పనిచేసిన జిల్లా పోలీస్ శాఖ సిబ్బందిని అభినందిస్తున్నాను అని తెలిపార

# ఎమ్మార్వో ని ఘనంగా సన్మానించిన కొండా హరీష్ గౌడ్



హుజూర్ నగర్ డిసెంబర్ 22 నిజం చెపుతాం న్యూస్భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ఆధ్వర్యంలో హుజూర్ నగర్ కి నూతనంగా విచ్చేసినటువంటి ఎమ్మార్వో బండ కవితని మర్యాదపూర్వకంగా కలిసి, వారికి స్వాగతం పలుకుతూ సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగాబిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్‌లి మాట్లాడుతూ హుజూర్ నగర్ కి నూతనంగా విచ్చేసిన ఎమ్మార్వో ని కలిసి వారికి శుభాభినందనలు తెలుపుతూ వారితో మండల పరిధిలో ఉన్నటువంటి పలు రకాల సమస్యలపై చర్చించామని అదేవిధంగా వ్యవసాయ కళాశాల భూ నిర్వాసిత రైతులకు త్వరగా నష్టపరిహారం అందేలా చూడాలని వీటితో పాటు కార్యాలయానికి వచ్చే ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు త్వరితగతిన పరిష్కరించాలని కోరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చింతలపూడి ఉమామహేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపి పట్టణ యువ నాయకులు బలవంత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపేటలో భారతీయ మహా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.




నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22( నిజం చెపుతాం)పేటలో నారాయణ పాఠశాలలో గణిత దినోత్సవం సందర్భంగా విద్యార్థులు గణిత శాస్త్ర ప్రాముఖ్యతను తెలియజేసే ప్రసంగాలు, గణిత క్విజ్, గణిత డ్రాయింగ్, గణిత ముగ్గుల పోటీలు మరియు వివిధ రకాల పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది కార్యక్రమాన్ని ఆసక్తికరంగా మలిచారు. శ్రీనివాస రామానుజన్ గారు గణిత రంగంలో చేసిన విశేష కృషి, ఆయన అసాధారణ ప్రతిభ, భారతదేశానికి అందించిన గణిత వారసత్వం విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయని ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి సరిత , గణిత ఉపాధ్యాయులు భరత్ కుమార్, షాగుఫ్త మరియు శిరీష "గణితం మన దైనందిన జీవితంలో కీలక పాత్ర పోషిస్తుందని, విద్యార్థులు తార్కిక ఆలోచనతో పాటు సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి గణిత విద్య ఎంతో ఉపయోగకరమని" అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని గణిత దినోత్సవాన్ని విజయవంతం చేశారు.

# తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించేలా రైతులను ప్రోత్సహించాలి

**- జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ సంచిత్ గంగ్వర్.**




నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22 ( నిజం చెపుతాం)తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించేలా జిల్లా రైతులను ప్రోత్సహించాలని జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ సంచిత్ గంగ్వర్ అన్నారు. పీడీ ఆత్మా నారాయణపేట ఆధ్వర్యంలో సమగ్ర పంటల యాజమాన్యం పైన, సమగ్ర ఎరువులు యాజమాన్యం - విస్తరణ పద్ధతుల పైన, ఎరువులు, విత్తనములు - పురుగుమందుల చట్టాల పైన సంబంధిత విషయ నిపుణులతో 2023-24 సంవత్సరంలో 39 మంది విత్తన, 48 మంది పురుగుమందుల డీలర్లకు 48 వారాలపాటు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు, కేంద్రీయ మెట్ట పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు, కృషి విజ్ఞాన కేంద్రం మదనాపూర్ శాస్త్రవేత్తలు, హాజరై తర్ఫీదునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమం 80 థియరీ క్లాసులతోపాటు 8 క్షేత్ర పర్యటనలు నిర్వహించారు. ప్రతి నాలుగు వారాలకు ఒకసారి ఇంటర్నల్ టెస్టులు, మిడ్ టర్మ్ ఎగ్జామినేషన్ తో పాటు, ఫైనల్ ఎగ్జామ్ నిర్వహించి ఉత్తీర్ణులైన వారికి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ మేనేజ్మెంట్ సంస్థ వారు సర్టిఫికెట్స్ జారీ చేయగా, ఇందులో ఒకరు డిస్టింక్షన్ , 32 మంది మొదటి శ్రేణులు ,6 మంది ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత సాధించిన డీలర్లకు శనివారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ మెరిట్ సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఇన్ ఛార్జీ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి డీలరు శిక్షణలో నేర్చుకున్న అంశాలను రైతులకు ఉపయోగపడే విధంగా చేయాలని కోరారు. తక్కువ ఖర్చు తోటి అధిక దిగుబడి, అధిక లాభాలు సాధించే విధంగా రైతులను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ పాల్గొన్నారు.

# గట్టగల్ల యాదయ్య మాజీ సర్పంచ్ ప్రధమ వర్ధంతి



లింగాల ఘనపురం లింగాల ఘనపూర్ డిసెంబర్ 22(నిజాం చెపుతాం): లింగాల గణపురం మండల కేంద్రంలో క్రీస్తు శేషులు గట్టగల్ల యాదయ్య మాజీ సర్పంచ్ ప్రధమ వర్ధంతి సందర్భంగా ఒంటరి నిరుపేద మహిళలు దండు లచ్చమ్మ, బోయిని రాములమ్మ కు నిత్యవసర సరుకులను అందజేసిన వారి కుమారుడు గట్టగల్ల శ్రీహరి, ఈ కార్యక్రమంలో గ్రామ యువత పాల్గొన్నారు.

# గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం




హుజూర్ నగర్,డిసెంబర్22,(నిజం చెపుతాం) హుజూర్ నగర్ మండలంలోని వేపల సింగారం లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ,ఉప సర్పంచ్ నందిగామ వెంకటేశ్వర్లల చేత హుజూర్ నగర్ ఎంపీడీవో సుమంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు ఈ కార్యక్రమంలో మినిస్టర్ ఓ ఎస్ డి ప్రేమ్ కరణ్ రెడ్డి పాల్గొన్నారు.

# కొత్త సర్పంచ్‌ల ప్రమాణస్వీకారోత్సవం..

జనగాం డిసెంబర్ 22 నిజం చెపుతాం: జనగాం జిల్లాలో ఉన్న అన్ని మండలం లోని పలు గ్రామాల్లో కొత్త పాలకవర్గాలు కొలువు తీరాయి . గ్రామ పంచాయతీల .. నూతనంగా గెలుపొందిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు తమ పదవీ డిసెంబర్ 22, 2025, సోమవారం ఉదయం 10:30 గంటలకు గ్రామ పంచాయతీల్లో ప్రమాణ స్వీకారోత్సవాలు జరుపుకున్నారు. ఇందుకు సంబంధించి పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగాయి . ముందుగా సర్పంచ్, ఉప సర్పంచ్‌లు మరియు వార్డు సభ్యులు.. పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు . ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండ పోలీసులు ముందస్తుగా బందోబస్తు ఏర్పాటు చేశారు. లింగాల గణపురం మండలంలోని అన్ని గ్రామాలలో భాగంగా సిరిపురం గ్రామంలో నూతనంగా చిటకోరు సంపత్ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది మరియు ఉపసర్పంచ్ గా బసవ గాని లలిత, వార్డ్




నెంబర్లు గా ఎంద్ర సంధ్య, ఎంద్ర బీరయ్య, చిటకూరు ప్రేమ్ కుమార్, బసవని విటల్, కొండ వాణిశ్రీ, కళ్ళేవెంకటేష్, కాంతి భాగ్య ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు గ్రామ కార్యదర్శి బొట్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సర్పంచ్‌ల ప్రమాణస్వీకారోత్సవం..

ఊర్కొండ డిసెంబర్ 22 నిజం చెపుతాం నాగర్ కర్నూలు జిల్లా ఊర్కొండ మండలం లోని పలు గ్రామాల్లో కొత్త పాలకవర్గాలు కొలువు తీరాయి . గ్రామ పంచాయతీల .. నూతనంగా గెలుపొందిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు తమ పదవీ ఈరోజు ( డిసెంబర్ 22, 2025, సోమవారం ) ఉదయం 10:30 గంటలకు గ్రామ పంచాయతీల్లో ప్రమాణ స్వీకారోత్సవాలు జరుపుకున్నారు. ఇందుకు సంబంధించి పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగాయి . ముందుగా సర్పంచ్, ఉప సర్పంచ్‌లు మరియు వార్డు సభ్యులు.. పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు . ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండ పోలీసులు ముందస్తుగా బందోబస్తు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా ఊరుకొండ మండల మాజీ ఎంపీపీలు వైస్ ఎంపీపీలు ఎంపీటీసీలు మాజీ సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డ్ మెంబర్స్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు




# మోటాపురం అఖిలపక్షం సర్పంచ్ అభ్యర్థి ఏలూరు రామారావు ప్రమాణస్వీకారం మహోత్సవ కార్యక్రమం.

పాలేరు, మోటాపురం. డిసెంబర్ 22 ( నిజం చెపుతాం న్యూస్ ) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం మోటాపురం గ్రామం నూతన మహాకూటమి సర్పంచ్ అభ్యర్థి ఏలూరి రామారావు ను మరియు వార్డు సభ్యుల చేత గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం మహోత్సవం ఘనంగా నిర్వహించి వారికి పదవి బాధ్యతలు అప్పగించినారు. ఈ సందర్భంగా నూతన సర్పంచి గా బాధ్యతలు చేపట్టిన ఏలూరి రామారావు మాట్లాడుతూ, ఈ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కరుడుగట్టిన నాయకులుగా పేరుపొంది, చిన్ననాటి నుండి కాంగ్రెస్ పార్టీ ఆవ భావాలను కలబోసుకుని పార్టీ అంటేనే తన ప్రాణం అని భావించి, కాంగ్రెస్ పార్టీ కోసం తన ప్రాణానైనా ఇవ్వటానికి సైతం అంగీకరిస్తూ, నిత్యం కాంగ్రెస్ పార్టీకి పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావెళ్ల కృష్ణారావు ఈ గ్రామాన్ని బాగు చేయాలని ఉద్దేశంతో తనకు కలిగిన యావదాస్తిని గ్రామ అభివృద్ధికి ఇవ్వటానికి సిద్ధపడి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నుండి ఆమోదం పొంది పోటీ చేయడానికి నిర్ణయం తీసుకున్నప్పటికీ అధిష్టానం తన సేవను గుర్తించనప్పటికీ ఎంతో ధైర్యంతో తన గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడపాలని గ్రామంలో గల అన్ని రాజకీయ పార్టీలను ఏకతాటిపై తీసుకువచ్చి, ఈ గ్రామాభివృద్ధికి పాటుపడే సరియైన వ్యక్తిగా నన్ను గుర్తించి వారి సాయి శక్తుల అందరిని కలుపుకొని నా గెలుపుకు ఎంతో కృషిచేసిన మహనీయుడు రావెళ్ల కృష్ణరావు అని, నా గెలుపుకు అఖిలపక్ష నాయకులు ఎంతో కృషి చేశారని వారికి మరోసారి పేరుపేరునా నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. మరియు నాపై నమ్మకం ఉంచి ఈ గ్రామ ప్రజలు నా తోటి అఖిలపక్ష నాయకులు, గ్రామ పెద్దలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, అందరి సహాయ సహకారాలు తీసుకొని గ్రామ అభివృద్ధికి నా సాయి శక్తుల ప్రయత్నం చేస్తానని, ఈ మండలంలో కాదు నియోజకవర్గ స్థాయిలో ఈ గ్రామాన్ని అభివృద్ధి పదములో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ప్రజలు నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి యొక్క



చిరకాల వాంఛను తప్పకుండా నెరవేరుస్తానని నా యొక్క మనస్ఫూర్తిగా అంగీకరిస్తూ మరోసారి నా గెలుపునకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని వారన్నారు. ఈ కార్యక్రమంలో మందుల లక్ష్మయ్య, శ్యామలేటి శ్రీనివాసరావు, నామవరపు శివ, తాళ్లపల్లి వెంకన్న, శ్యామలేటి కృష్ణ, సిపిఐ నాయకులు భాగం హేమంతరావు, బిజెపి జిల్లా కిసాన్ యువ మోర్చా నాయకులు చావా కిరణ్ కుమార్, బిజెపి నాయకులు నున్న రవికుమార్, సిపిఎం నాయకులు బండి రమేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బెల్లం పుల్లయ్య, తాళ్లూరి నాగేశ్వరరావు, తెలుగుదేశం నాయకులు భాగం మురళి, ఇంటూరి అశోక్, ఏలూరు రంగారావు, గుగులోత్ వీరు, చావా రామయ్య, ఏలూరి కోటేశ్వరరావు, నాయకులు, ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు పదవీ బాధ్యతలు స్వీకరించారు

**- ప్రమాణ స్వీకారం చేయించిన గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి.**

**- అనంతరం గ్రామ అభివృద్ధిపై తొలి సమావేశం జరగనది**

**- సుదీర్ఘవిరామం తరవాత గ్రామాల్లో పాలన సందడి**

**నెలకొంది.సర్పంచ్ల ప్రమాణస్వీకారానికి సర్వం సిద్ధం**




మధిర డిసెంబర్ 22 నిజం చెపుతాం మధిర నియోజకవర్గం లో కొత్త సర్పంచ్లు,వార్డు సభ్యులు సోమవారం రోజున ప్రమాణ స్వీకారం చేసారు. మధిర నియోజకవర్గం లోని మొదటి విడతల్లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 131 జీపీలకు కొత్త పాలక వర్గాలను ఎన్నుకున్నారు. వారి ప్రమాణ స్వీకారానికి నియోజకవర్గం వ్యాప్తంగా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దీంతో గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పండుగ వాతవరణం నెలకొంది. ఇందులో భాగంగా అధికార పార్టీ అభ్యర్థులు 90 మంది సర్పంచులు,బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులు 22 ,సీపీఐ 7,సీపీఎం 7, ఇతరులు 3 చోట్ల సర్పంచులుగా ప్రమాణ స్వీకారం చేశారు,అనంతరం విజయం సాధించిన సర్పంచులు గ్రామ ప్రజలకు అండగా ఉంటూ గ్రామ అభివృద్ధికి పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో సంబంధిత మండలాల వివిధ హోదాల్లో ఉన్న మాజీ పార్టీ ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరకగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్‌గా పోలేబోయిన సుజాత ప్రమాణ స్వీకారం

**- అభివృద్ధి - సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతాం : సర్పంచ్ సుజాత**

**- టీపీసీసీ సభ్యులు డాక్టర్ చందా సంతోష్ కుమార్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ కరకగూడెం డిసెంబర్ 22 (నిజం చెపుతాం) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల కేంద్రంలో కరకగూడెం గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన పోలేబోయిన సుజాత ఆదివారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేసి అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్ చందా లింగయ్య దొర ముఖ్య అతిథిగా హాజరై నూతన సర్పంచ్ సుజాతను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి గ్రామపంచాయతీలే పునాది అని, ప్రజలకు దగ్గరగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల పక్షానే నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా టీపీసీసీ సభ్యులు డాక్టర్ చందా సంతోష్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, సంక్షేమ పథకాల అమలులో సర్పంచ్ కీలక పాత్ర పోషించాలని తెలిపారు. కరకగూడెం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రజల ఆశయాలను నెరవేర్చే విధంగా సర్పంచ్ సుజాత పనిచేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రామంలోని ప్రతి వార్డుకు సమాన న్యాయం జరిగేలా పాలన కొనసాగించాలని కోరారు. నూతన సర్పంచ్ పోలేబోయిన సుజాత మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, పేదల సంక్షేమం, మహిళలు, యువత, రైతుల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థుల సహకారంతో కరకగూడెం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొని నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# మణుగూరులో సింగరేణి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

**- ఎస్ ఓ టు జిఎం శ్రీనివాస చారి**

**- జిఎం ఆఫీస్ స్టాఫ్ తరపున ఆవిర్భావ శుభాకాంక్షలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు డిసెంబర్ 22 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా : మణుగూరు మండలం సింగరేణి కాలరీస్ కంపెనీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మణుగూరులోని జీఎం కార్యాలయం తరపున సింగరేణి ఉద్యోగులు, అధికారులు, కార్మికులకు సింగరేణి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ కార్మికుల శ్రమ, అంకితభావం, నిబద్ధతతో రాష్ట్ర అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తూ దేశానికి ఆదర్శ సంస్థగా నిలిచిందన్నారు. కార్మికులే సింగరేణి బలమని, వారి కష్టానికి ప్రతిఫలంగానే సంస్థ నిరంతరం పురోగమిస్తోందని తెలిపారు. భద్రత, ఉత్పాదకత, కార్మిక సంక్షేమమే లక్ష్యంగా భవిష్యత్తులోనూ సింగరేణి మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ ఆవిర్భావ దినోత్సవం ప్రతి సింగరేణి కుటుంబానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ టు జీఎం శ్రీనివాస చారి పాల్గొని, సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉద్యోగులు, కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జీఎం




పర్సనల్ పిఏ రాంబాబు మరియు కార్యాలయ స్టాఫ్ తరపున కూడా సింగరేణి ఉద్యోగులు, కార్మికులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మసివాగు గ్రామపంచాయతీలో సర్పంచ్ వార్డ్ మెంబర్ల ప్రమాణస్వీకారం



నిజం చెబుతాం న్యూస్ ఇల్లందు రూరల్ డిసెంబర్ 22 స్థానిక ఎన్నికలలో విజయం సాధించుకున్న మసీవాగు గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డ్ మెంబర్లకు తేదీ 22-12-2025 నా ప్రమాణ స్వీకారం జరిగింది గ్రామాన్ని అభివృద్ధి కొరకు పనిచేస్తాం అన్ని వెలల గ్రామం కోసమే పని చేస్తామని మసివాగు గ్రామపంచాయతీ ప్రజల ముందు ప్రమాణస్వీకారం జరుపుకున్నారు గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్నాగాని గౌరవనీయులు ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య గారు చే పరిష్కారం చేపిస్తానని మసి వాగు గ్రామపంచాయతీ ప్రజల ముందు మాట్లాడడం జరిగింది


# రైతుల సంక్షేమానికి ఆదివాసీ మహిళ సేవాభావం

**- రైతు వేదికకు రెండు గోడ ఫ్యాన్ల విరాళం**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు డిసెంబర్ 22 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం బండారు గూడెం గ్రామానికి చెందిన ఆదివాసీ మహిళ యేళ్లబోయిన నర్సమ్మ రైతుల సంక్షేమానికి ఆదర్శంగా నిలిచే సేవాభావాన్ని చాటుకున్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గుట్ట మల్లారం గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు వేదికకు రైతులకు ఉపయోగపడేలా రెండు గోడ ఫ్యాన్లు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా నర్సమ్మ మణుగూరు వ్యవసాయ ఉప సంచాలకులు తాతారావు కి, వ్యవసాయ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణరావు కి ఫ్యాన్లను అధికారికంగా అందజేశారు. రైతు వేదికలో సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించే సమయంలో రైతులకు సౌకర్యంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ విరాళం అందజేశామని నర్సమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుట్ట మల్లారం ఉప సర్పంచ్ కొమరం మధు కిరణ్ గుట్ట మల్లారం మాజీ సర్పంచ్ కారం ముత్తయ్య పాల్గొని నర్సమ్మ సేవాభావాన్ని అభినందించారు. రైతుల కోసం మహిళలు ముందుకు రావడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడుతూ, రైతు వేదికలు రైతులకు జ్ఞాన మార్గదర్శక కేంద్రాలుగా పనిచేస్తున్నాయని, ఇలాంటి సహకారం రైతుల సమావేశాలకు మరింత ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ముందుకు వచ్చిన నర్సమ్మ సేవను అధికారులు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గుట్ట మల్లారం గ్రామానికి చెందిన పలువురు రైతులు పాల్గొని, నర్సమ్మ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఒక ఆదివాసీ మహిళ రైతుల సంక్షేమం కోసం చేసిన ఈ సేవ గ్రామానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు.

# మొదలైన సర్పంచుల పరిపాలన






**- ప్రమాణస్వీకారం చేసిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు....**

చర్ల డిసెంబర్ 22 (నిజం చెపుతాం )మండలంలోని 26 పంచాయతీలలో ఆయా పంచాయతీ సర్పంచ్ లుగా గెలుపొందిన ప్రజా ప్రతినిధులు సోమవారం ప్రమాణస్వీకారం చేశారు.ఆయా పంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించారు..ఈ సందర్భంగా ముందుగా మండల గ్రామాల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు మీపై చూపిన ప్రేమ అభిమానాన్ని నిజం చేస్తూ గ్రామ సమగ్రాభివృద్ధిల ముఖ్య పాత్ర పోషిస్తూ అసూయ రాగద్వేశాలకు తాగు లేకుండా నిష్పక్షపాతంగా గ్రామాల అభివృద్ధికి తోడ్పడతామని. ప్రభుత్వానికి మంజూరైన అభివృద్ధి పలాలను ప్రజలకు అందే విధంగా చూస్తూ వారికి చేరువగా నిలుస్తామని సందర్భంగా ప్రమాణ స్వీకారం చేశారు

# అంగరంగ వైభోగంగా ప్రమాణ స్వీకారం మహోత్సవం.

పాలేరు, సుద్దేపల్లి. డిసెంబర్ 22 ( నిజం చెపుతాం న్యూస్ ) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం సుద్దేపల్లి గ్రామంలో మన తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ, మరియు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో సోమవారం సుద్దేపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో నూతన సర్పంచి గరిడేపల్లి సుజాత రామారావును మరియు 8 మంది వార్డు సభ్యులు చేత ప్రమాణ స్వీకారం చేయించి వారికి బాధ్యతలను అప్పజెప్పినారు. తదనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, వారి కుటుంబ సభ్యులు, వందలాదిగా తరలివచ్చి పుష్ప బొక్కేలు, మరియు శాలువాలతో నూతన సర్పంచ్ గరిడేపల్లి సుజాత రామారావును మరియు వార్డ్ సభ్యులను ఘనంగా సత్కరించినారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ బాధ్యతను స్వీకరించిన గరిడేపల్లి సుజాత రామారావు మాట్లాడుతూ, ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి, ఈ గ్రామంలో గల గరిడేపల్లి వారి ఇంటి కోడలుగా వచ్చిన నన్ను ఈ గ్రామ రుణానుబంధాన్ని ఈ విధంగా తీర్చుకోవాలని, నా భర్త గరిడేపల్లి రామారావు వారి తాత ఈ గ్రామ మాజీ సర్పంచ్ కీర్తిశేషులు చట్టు వెంకటేశ్వర్లు వారి కుటుంబం ఈ గ్రామంలో మరియు మండలంలో వారి తుది శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీకి ఎనలేని కృషి చేశారని, వారు కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవను గుర్తుంచుకొని ఈ గ్రామంలో ఉన్న నా యొక్క అన్న తమ్ముళ్లు, అక్క చెల్లెల్లు, తాత అమ్మమ్మలు నాయనమ్మలు, ప్రతి ఒక్కరూ నన్ను తోపుట్టుగా ఆశీర్వదించి ఈ గ్రామ ప్రథమ పౌరురాలుగా నాకు ఇంత పెద్ద బాధ్యతను అప్పజెప్పినందుకు ఈ గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క నా కుటుంబ సభ్యులకు పేరు పేరునా నా యొక్క కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ గ్రామ అభివృద్ధికి నా వంతు కర్తవ్యంగా ఈ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ఈ మండలంలోని కాక నియోజకవర్గస్థాయిలో ముందు వరసలో ఉంచి ఆదర్శ గ్రామంగా ఈ



గ్రామపంచాయతీలో గల ఎనిమిది మంది వార్డు సభ్యుల సహాయ సహకారాలతో తీర్చిదిద్దుతానని, ఈ గ్రామ అభివృద్ధిలో మీ యొక్క సహాయ సహకారాలు అందిస్తారని, మీరు చూపించని ఆదరణకు మరోసారి మీకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని వారు అన్నారు. తదనంతరం సుద్దేపల్లి గ్రామ పురవీధులలో మేళ తాళాలతో, డిజె సౌండ్ లతో, వందలాదిమంది తో ఊరేగింపుతో గ్రామం మొత్తం తిరిగి వచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఎస్సీ కాలనీ యువ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అభిమానులు, మహిళా సోదరీమణులు, ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అమర జీవి సిపిఎం మండల నాయకులు కీర్తిశేషులు యల్మారెడ్డి సత్తిరెడ్డి స్మారక స్థూపానికి నివాళులర్పించారు

**- మహనీయుడిని మర్చిపోని ఏలు వారి గూడెం ప్రజలు**

**- మాజీ సర్పంచ్ దేవరం దేవేందర్ రెడ్డి**

తిరుమలాయపాలెం డిసెంబర్ 22 నిజం చెపుతాం న్యూస్,,తెలంగాణ రైతంగ సాయుధ పోరాట గడ్డయిన ఏలు వారి గూడెం లో
క్రీస్తు శేషులు ఏలు వారి గూడెం గ్రామ శాఖ కార్యదర్శి మండల నాయకులు యల్మారెడ్డి సత్తిరెడ్డి తనయులు యల్లమ్మ రెడ్డి అశోక్ రెడ్డి జైపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ దేవరం దేవేందర్ రెడ్డి నేతృత్వంలో రాజకీయాలకు అతీతంగా ఏలు వారి గూడెంలో పారదర్శక పాలన కోసం అన్ని పార్టీలు ఆధ్వర్యంలో టిఆర్ఎస్ అభ్యర్థి ని ఎన్నికల్లో నిరంతరం శ్రమించి విజయం కోసం పాటు పడిన ప్రజలందరికీ సర్పంచ్ ఉప సర్పంచ్ కృతజ్ఞతలు తెలియజేశా సోమవారం ఏలు వారి గూడెం గ్రామపంచాయతీ సర్పంచి తోపాటు వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారానికి ముందే సిపిఎం మండల నాయకులు కీర్తిశేషులు యల్మారెడ్డి సత్తిరెడ్డి స్మారక స్తూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు



లర్పించిన తర్వాత నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమంలో సత్యనారాయణ రెడ్డి సతీమణి యల్లామారెడ్డి భిక్షమమ్మ కంచాల భద్ర రెడ్డి చిన్న భద్ర రెడ్డి మద్దికుంట్ల కవిత రెడ్డి మధ్య కుట్ల పురుషోత్తం రెడ్డి మద్దికుంట్ల యమునా రెడ్డి కోసూరు బుచ్చయ్య పోస్పాటి ముత్తయ్య దొంగలు ఉపేందర్రెడ్డి చింతరెడ్డి నాగిరెడ్డి యల్లమారెడ్డి వెంకటరెడ్డి దిండు మాంగపతి రేఖ కుమార్ గాజుల శ్రీరాములు పడిశాల వెంకన్న కోట వెంకన్న గుండా లక్ష్మారెడ్డి దేవర ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఇచ్చిన మాటకు కట్టుబడిన లంక మల్లారం సర్పంచ్



**- పూనెం రమేష్**

**- గ్రామపంచాయితీలో సొంతంగా వీధి లైట్లు ఏర్పాటు**

**- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు డిసెంబర్ 22 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లంకమల్లారం గ్రామ పంచాయితీ స్థానిక ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ తో వార్డులతో సహా సర్పంచ్ పదవిని కైవసం చేసుకొని ఆ పంచాయితీ లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థుల సైతం తిరుగు లేని విజయం సాధించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ రోజు గెలుపొందిన అభ్యర్థుల ప్రమాణ స్వీకారం



నేపధ్యంలో ప్రమాణ స్వీకారం ముగిసిన వెంటనే ప్రజలకు కోరిక మేరకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని ప్రజా సేవే తన లక్షంగా సర్పంచు పూనెం రమేష్ గారు తన సొంత ఖర్చులతో గ్రామ పంచాయితీలో వీధి లైట్లు వేయించడం జరిగింది. సర్పంచుగా గెలుపొందిన సందర్భంగా అంధకారంలో ఉన్న పంచాయితీలో వెలుగులు వేదజల్లాలని, కారుచీకటిలో మగ్గుతున్న ప్రజలకు వెలుతూరు పంచాలని ఈ యొక్క నిర్ణయం తీసుకోవడంతో స్థానిక గ్రామస్తులు, ప్రజలు ఎంతో హర్షం వ్యక్తం చేస్తూ.. ముందు ముందు రోజుల్లో మరెన్నో మంచి పనులు చేయాలని, ప్రజలకు అండగా నిలవాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో గనిబోయిన సుధీర్, ములకల సుధీర్, పాయం రవి చంటి, నరేష్, మొదలగు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ షెడ్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పాయం




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు, డిసెంబర్ 22 : (నిజం చెపుతాం) మణుగూరు మండలం మున్సిపాలిటీ పరిధిలోని మసీదులో రంజాన్ షెడ్ నిర్మాణానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భూమి పూజ చేసి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక ఐక్యత, మతసౌహార్దం, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఈ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఈ షెడ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఈ ఈ మధుకర్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు, ముస్లిం సోదరులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన వడూర్ యువ సర్పంచ్ ఆడెపు శ్రీకాంత్

నేరడిగొండ డిసెంబర్ 22(నిజం న్యూస్ ప్రతినిధి ):ఈ రోజు నేరడిగొండ మండల కేంద్రంలోని తమ నివాసంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని మర్యాద పూర్వకంగా కలిసిన నూతన సర్పంచ్ గా నేడు ప్రమాణస్వీకారం చేసిన అనంతరం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన వడూర్ గ్రామ పంచాయతీ యువ సర్పంచ్ ఆడెపు శ్రీకాంత్ ఇందులో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# డ్యాంగాపూర్ బాలుల ఆశ్రమ పాఠశాలలో చైనా మాంజాపై అవగాహన







డిసెంబర్ 22 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)డ్యాంగాపూర్‌లోని బాలుల ఆశ్రమ పాఠశాలలో అటవీ శాఖ ఆధ్వర్యంలో చైనా మాంజా వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు, అడవులకు నిప్పు వల్ల ఏర్పడే దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సంక్రాంతి పండుగ సందర్భంగా లభించే సెలవుల సమయంలో విద్యార్థులు గాలిపటాలను చైనా మాంజాతో ఎగరవేయకుండా,కాటన్ మాంజాను మాత్రమే వినియోగించాలని అటవీ అధికారులు సూచించారు. చైనా మాంజా వాడకం ప్రాణాంతకమని, దీనివల్ల మనుషులు, పశు పక్షాదులు తీవ్రంగా గాయపడతాయి వాటితో పాటు పర్యావరణ అసమతుల్యత ఏర్పడుతుందని వివరించారు. అలాగే అడవుల్లో మంటలు చెలరేగితే జీవ వైవిధ్యానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సారంగాపూర్ అటవీ క్షేత్రాధికారి మొహమ్మద్ నజీర్ ఖాన్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, ఎఫ్ఎస్ఓ రషీద్, అటవీ బీట్ అధికారులు సుజాత, వెన్నెల స్రవంతి, భూమేష్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్‌కి భైంసా సమస్యల పై వినతి పత్రం

**- కమలాపూర్ గుట్టకు ఆనుకొని ఉన్న మున్సిపాలిటీకి సంబంధించిన డంప్యాడ్ గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది**



డిసెంబర్ 22 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)సమస్య భైంసా పట్టణంలో ని కమలాపూర్ గుట్టకు ఆనుకొని ఉన్న మునిసిపాలిటీకి సంబంధించిన డంప్యాడ్ దాని వలన అక్కడికి వెళ్లే రైతులకి అక్కడ ఉన్నటువంటి భక్తులు హనుమాన్ టెంపుల్ దర్శనానికి వస్తున్న ప్రజలకి చాలా ఇబ్బంది కి గురవుతున్నారు వాటి చెత్త కాలుష్యము వలన క్యాన్సర్ కు గురి అవుతున్నారు అదే విధంగా రైతులకి పంట నష్టం జరుగుతుంది ఈ సమస్యను త్వర త్వరగా సమస్యను పరిష్కరించాలని ఈ డంపింగ్ యార్డ్ ను ఇక్కడి నుంచి వేరే స్థలంలో మార్చవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము వినతి పత్రం ఇచ్చారు కిసాన్ గల్లి పెద్దలు రాజా లింగు దిపోల్ల సాయినాథ్ అల్లకొండ సతీష్రావుల రాము బాజనోల్ల ఈరయ్య సాయినాథ్ పాటిల్ వినతి పత్రం అందజేశా

# విజయవంతంగా విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్.





**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పర్యవేక్షణలో సాగిన మాక్ ఎక్సర్సైజ్.**

డిసెంబర్ 22 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)నిర్మల్ పట్టణంలోని జిఎన్ఆర్ కాలనీలో సోమవారం, జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ–ఎన్ఎండిఏ), రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి నేతృత్వంలో విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించారు. ఈ మాక్ ఎక్సర్సైజ్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పర్యవేక్షణలో జరిగింది. మాక్ ఎక్సర్సైజ్ లో భాగంగా నిర్వహించిన కార్యక్రమాలను కలెక్టర్ పరిశీలించారు. భారీ వర్షాలు, వరదలు సంభవించినప్పుడు ప్రజలను సురక్షితంగా కాపాడేందుకు, ప్రజల భాగస్వామ్యం, అధికారుల మధ్య సమన్వయం కొరకు ఈ మార్క్ ఎక్సర్సైజ్ నిర్వహించారు. ఇందులో భాగంగా విపత్తు పరిస్థితులు ఏర్పడినట్లు కృత్రిమంగా సృష్టించి, సహాయక కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా వరదలు, నదులు, ముంపు ఇండ్లలో చిక్కుకున్న ప్రజలను రక్షించుట, వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి ప్రథమ చికిత్స అందించుట, ఆసుపత్రికి తరలించుట, పునరావాసం కల్పించుట, భోజనం, తదితర అంశాలను వాలంటర్ల భాగస్వామ్యంతో చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, విపత్కర పరిస్థితుల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై, వివిధ శాఖల అధికారుల మధ్య సమన్వయం, ప్రజల భాగస్వామ్యం కొరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా భవిష్యత్తులో విపత్కర పరిస్థితిలు ఏర్పడితే వాటిని ఎటువంటి నష్టం కలగకుండా సులభంగా అధిగమించవచ్చునని అన్నారు. భారీ వర్షాలు, వరదలు, విపత్కర పరిస్థితుల్లో అప్రమత్తత, తక్షణ స్పందన, సహాయక చర్యలు, వైద్య సహాయం, పునరావాసం వంటి అంశాల ద్వారా ప్రాణ నష్టం నివారించవచ్చునని పేర్కొన్నారు. అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సహకరించిన ప్రజలకు, ఎన్ సిసి విద్యార్థులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, జిల్లా అగ్నిమాపక అధికారులు ప్రభాకర్, శివాజీ, వివిధ శాఖల జిల్లా అధికారులు జీవరత్నం, నరసింహా రెడ్డి, రాజేందర్, శ్రీకాంత్ రెడ్డి, తహసిల్దార్లు రాజు, ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందం, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కుమారి గ్రామపంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం



నేరడిగొండ డిసెంబర్ 22( నిజం న్యూస్, ప్రతినిధి )ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామపంచాయతీకి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి – లస్మన్న, ఉప సర్పంచ్ ఆడెపు రవి, పాలక వార్డు సభ్యులు వొర్స సాయికిరణ్, ఆరెపల్లి విజయలక్ష్మి, నందడపు రవితేజ, తెడ్డోజీ లలిత, గుండ్ల సంతోష్, సిడం సంబు, జాదవ్ ఆకాష్,బొజ్జ వనిత లను మండల పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎంపిఓ శ్యామ్ సుందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వారికి పదవి బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి దత్తాత్రేయతో పాటు గ్రామ పంచాయతీ సిబ్బంది. పలువురు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పలువురు గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. వినూత్నంగా గ్రామ సమస్యల వినతి పత్రం అందజేసిన ఒకటవ వార్డు సభ్యుడు వొర్స సాయికిరణ్ యాదవ్, కుమారి గ్రామ పంచాయతీ నూతనంగా ఎన్నికైన పంచాయితీ వార్డు నెంబర్ 1 సభ్యుడు వొర్స సాయికిరణ్ ప్రమాణ స్వీకారం అనంతరం పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత తన వార్డులో కొన్ని స్తంభాలకు బల్బులు వెలగడం లేదని మిషన్ భగీరథ నీరు సరిగా రావడం లేదని గ్రామపంచాయతీకి సంబంధించిన నిధుల వివరాలు చేపట్టిన పనుల వివరాలు ఎప్పటికప్పుడు వార్డు సభ్యులకు తెలియజేయాలని అలాగే పారిశుద్ధ పనులు చేపట్టాలని తమ పరిధిలో ఉన్న పనులను దశలవారీగా ఎప్పటికప్పుడు చేపట్టాలని కోరుతూ స్పెషల్ ఆఫీసర్ ఎంపీ ఓ శ్యాంసుందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేయగా తమ సమస్యను సర్పంచ్ కార్యదర్శి అందజేసి పరిష్కరింప చేయమని హామీ ఇచ్చారు. ఇందులో కారోబార్ నందడెపు రాజు, గడ్డం భీమ్ రెడ్డి తదితరులు గ్రామ ప్రజలు ఉన్నారు.


# కొత్తపేట్ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం!!

జన్నారం,డిసెంబర్ 22,(నిజం చెపుతాం న్యూస్) మండల కేంద్రంలోని కొత్తపేట గ్రామంలో ఇటీవలే జరిగిన స్థానిక ఎన్నికల్లో పవార్ దినేష్ నాయక్ విజయం సాధించిన విషయం తెలిసిందే. నేడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ ఈసి విలాస్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. సర్పంచ్ తో పాటుగా ఉప సర్పంచ్ మర్సకోల సుఖాదేవి,వార్డు సభ్యులు 8 మంది ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని,నన్ను గెలిపించిన ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి,ప్రజలకు సేవ చేయడంలో ముందు ఉంటానని,ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చిన ముందుండి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ భీంరావు గ్రామస్తులు,గ్రామ పెద్దలు,యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# సర్పంచ్ ప్రమాణ స్వీకారం లో పాల్గొన్న ఆదిలాబాద్ డిసిసి అధ్యక్షుడు డానరేష్ జాదవ్

గుడిహత్నూర్ డిసెంబర్ 22 (నిజం చెపుతాం ప్రతినిధి) ఆదిలాబాద్ జిల్లా గుడి హత్నూర్ మండల కేంద్రం అయినా గుడి హత్నూర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆడే శీల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథి గా, డా, నరేష్ జాదవ్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సర్పంచ్ పదవి బాధ్యతాయుతమయినది అని గెలిచిన సర్పంచ్ ప్రజలందరిని కలుపుకుపోతు గుడి హత్నూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామం గా తీర్చి దిద్దాలని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి రాష్టం లో ని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని,ఆదిలాబాద్ జిల్లా లోని నూతనం గా గెలిచిన సర్పంచ్ లకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్, మల్యాలకరుణాకర్,మాధవ్ సనానే, నాగనాథ్,అంకత్ రవి,పవార్ రాజు, జాదవ్ వసంత్, ఆడే సునీల్, ఆరీఫ్ ఖాన్, గణేష్ రాతోడ్, ,గుడి హత్నూర్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# కామన్ పల్లి గ్రామ సర్పంచ్‌గా ప్రమాణస్వీకారం చేసిన పేరం శ్రీనివాస్!!





జన్నారం,డిసెంబర్ 22,(నిజం చెపుతాం న్యూస్) జన్నారం మండలంలోని 29 గ్రామపంచాయతీలలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ల ప్రమాణస్వీకారం నేడు పూర్తయ్యింది. కామన్ పల్లి నూతన సర్పంచ్ గా పేరం శ్రీనివాస్ సోమవారం భాద్యతలు స్వీకరించారు. గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎస్ఓ సతీష్ ఆధ్వర్యంలో సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ తేజావత్ భరత్ నాయక్,వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం గ్రామస్తులు నూతన కార్యవర్గాన్ని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పేరం శ్రీనివాస్ మాట్లాడుతూ అందరి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు పేరం రమ, జునుగురు గంగజల,జునుగురు సుమలత,కత్తెరపాక కావ్య,చాట్ల తిరుమల,తోకల భీమయ్య,వంగల శేఖర్ మరియు గ్రామస్థులు,యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్టమస్ పండగ వేడుకలు

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్**

నేరడిగొండ డిసెంబర్ 22(నిజం న్యూస్, ప్రతినిధి ):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఎంతో ప్రతిష్టత్మకంగా నిర్వహించే క్రిస్టమస్ పండగ వేడుకలు బోథ్ నియోజకవర్గంలో ఘనంగా జరిగింది. ఇట్టి వేడుకకు బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొనిప్రత్యేక ప్రార్థనలో పాల్గొని కేక్ కట్ చేసి నియోజక వర్గ యావత్ క్రైస్తవులుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, శాంతి సమాధానాలకు ప్రతికగా నిలిచి ప్రపంచానికే ఆదర్శంగా ప్రయులుగా నిలిచినా యేసు క్రిస్తు జన్మదిన వేడుకల్లో పాల్గొనడం ఆనందాన్ని కలిగిస్తుందని ప్రపంచం అంత జరుపుకునే ఏకైక పండగ క్రిస్టమస్ పండగ అని అన్నారు. బోథ్ నియోజకవర్గ క్రైస్తావా సోదర సోదరిమనులకు క్రిస్టమస్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తాజా మాజీ జడ్పీటీసీ సంధ్యా రాణి,తాజా మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్,తాజా మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, సర్పంచులు డాక్టర్ స్వామి, సుధీర్ రెడ్డి,రాజేందర్, రవి,సంజయ్,రూప్చేంద్,బాబులల్, రాము, రమణ,దేవేందర్ రెడ్డి,మరియు అధికారులు క్రైస్తవ మత పెద్దలు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# వింధ్య స్కూల్లో గణితశాస్త్ర దినోత్సవ వేడుకలు

డిసెంబర్ 22 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) సారంగాపూర్ మండలంలోని వింధ్య స్కూల్లో గణిత శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీనివాస రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఆకుల రమేష్ మాట్లాడుతూ గణిత శాస్త్ర రంగంలోని శ్రీనివాస రామానుజన్ చేసిన అపురూప సేవలను విద్యార్థులకు వివరించారు కష్టపడి సాధన చేస్తే గణితంలో గొప్ప విజయాలు సాధించవచ్చని ఆయన విద్యార్థులకు ప్రేరణగా నిలిచారు శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రాన్ని కనిపెట్టిన మొదటి వ్యక్తి అని మహానీయుని చేసిన చిరస్మరణీయంగా గుర్తుంచుకోవాలని ఈ సందర్భంగా వింధ్యా స్కూల్ కరస్పాండెంట్ ఆకుల రమేష్ విద్యార్థులకు బోధించారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు కే నవీన్ కుమార్ తో పాటు శ్రీరామ్ శ్రీనివాస్ సాయినాథ్ శ్రీనివాస్ గౌడ్ భారతి సుమన్య శ్రీలత లావణ్య పల్లవి మంజుల స్రవంతి సులోచన సంధ్యారాణి గౌతమి సోని దివ్య హారిక స్కూల్ విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# నాంచారిపేట నూతన పాలకవర్గాన్ని సన్మానించిన కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్



**- పార్టీలకతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేయాలి**

**- ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి**

మోటకొండూరు:డిసెంబర్ 22(నిజం చెపుతాం)నాంచారి పేట గ్రామాన్ని నూతన పాలకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్ ల ప్రమాణ స్వీకారం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని నాంచారి పేట గ్రామపంచాయతీ పరిధిలో గెలుపు పొందిన నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గానికి కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ చంద్రకళ వెంకట్ రాంరెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించి షీల్డు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఎన్నికల వరకే పార్టీలు ఉంటాయని ఎన్నికల అనంతరం గ్రామ అభివృద్ధి కోసం పాలకవర్గమంతా కలిసి పనిచేయాలని సూచించారు. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అవసరాలను తీరుస్తూ గ్రామాన్ని మండలంలోని అభివృద్ధిలో ముందంజలో ఉంచాలని సూచించారు. మా ఫౌండేషన్ నుండి గ్రామానికి కావాల్సిన సహకారం ఎప్పుడూ అందిస్తూనే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యువకులు మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంచార్జ్ మంత్రిని కలిసిన జోగు రామన్న

గుడిహత్నూర్ ఆదిలాబాద్ డిసెంబర్ 22 (నిజం చెపుతాం ప్రతినిధి)ఈరోజు హైదరాబాద్ లోని సెక్రటరేట్ లో ఆదిలాబాద్ ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ని, మాజీ మంత్రి జోగు రామన్న, మర్యాద పూర్వకంగా కలిశారు,గత బి అర్ ఎస్ ప్రభుత్వం లో, మొదలు పెట్టి పెండింగ్ లో ఉన్న పనులను, పూర్తి చెయ్యాలని, మరియు చాణక కోరాట, ప్రాజెక్టుకు సంబందించిన పనులు, వేగవంతం చెయ్యాలని ఆయన కోరారు.

